నిష్పక్షపాత వార్తల నిజరూపం

వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి

TELUGU DAILY

శుక్రవారం 10-05-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 35 రూ॥ 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




## రాజ్యాంగాన్ని రక్షిస్తాం..

# రిజర్వేషన్లు పెంచుతాం

- ఏమీ చేయని బీజేపీకి ఓటెందుకు వేయాలి
- భూములు లాక్కున్న వెంకట్రామిరెడ్డి అవసరమా
- నర్సాపూర్ సభలో సీఎం రేవంత్ విమర్శలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
అణగారిన వర్గాలు, పేదలకు రాజ్యాంగం అండగా ఉందని, ఆ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగాల ఫలితంగా రూపుదిద్దుకున్న రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ రక్షిస్తుందని అన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని చెబుతున్నారని, ఈ ఎన్నికలు రెండు అలయన్స్ ల మధ్య జరుగుతున్నాయని అన్నారు. ఒకటి రాజ్యాంగాన్ని రక్షించే ఇండియా సమూహమని. రెండోది రాజ్యాంగాన్ని మార్చేయాలనుకునే ఎన్డీఏ అని అన్నారు. ప్రాథమిక హక్కులన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే లభించాయని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చితే తాము ఊరుకోబోమని అన్నారు. మోదీ 25 మంది ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, ఇందులో భాగంగానే రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగణన "చేపడుతామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతామని చెప్పారు. "దేశంలో యాభై శాతం మంది ఓబీసీలు, 15 దళితులు 8 ఆదివాసీలున్నారు. 15మైనార్టీలు, 8శాతం

8 లో





## కేసీఆర్‌తో బీజేపీ ఆటలు

# సాగలేదు...సాగవు కూడా

- కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాలి..
- వారిద్దరూ పొలిటికల్ టూరిస్టులు.. 13 తర్వాత కనబడరు...
- మల్కాజ్‌గిరి యూత్ మీటింగ్‌లో కేటీఆర్ ధ్వజమెత్తారు.

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉంది.. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదు. ఎందుకంటే వారు ఢిల్లీ గులామ్‌లు. ఇదే గులాబీ కండువా ఎగిరితే.. పార్లమెంట్‌లో మన గొంతు వినబడుతుంది. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్

8 లో

# మెదక్‌లో వెంకట్రామిరెడ్డిదే విజయం



- రెండు,మూడో స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ పోటీ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ధీమా

**సిద్దిపేట, నేటిధాత్రి :**
తెలంగాణలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక అట్టర్ ప్లాప్ అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కేవలం ఐదు నెలల కాలంలోనే రేవంత్ ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత తెచ్చుకుందని అన్నారు. బీజేపీ తెలంగాణకు మొండిచేయి చూపించిందని ఆరోపణలు చేశారు. ఆ పార్టీ కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా పని చేస్తుందని విమర్శించారు. గురువారం హరీశ్‌రావు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ద్వితీయ స్థానం బీజేపీనా, కాంగ్రెస్సా అనేది ఆ పార్టీలే తేల్చుకోవాలని

8 లో

# నామా నాగేశ్వరరావు గెలుపు ఖాయం

ముదిరాజుల యువ ఐక్యవేదిక సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





**ఖమ్మం, నేటిధాత్రి :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఖమ్మం ముదిరాజుల మీటింగుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,కార్పోరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో కోణార్క్ హెటల్ లో గురువారం మధ్యాహ్నం ముదిరాజుల యువ ఐక్యవేదిక సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ నేను రాజ్యసభకు వెళ్లింది బండా ప్రకాష్ ముదిరాజ్ సీటుతోనే. కేసీఆర్ నన్ను ప్రకాష్ స్థానంలో రాజ్యసభకు పంపి ఆయన్ను శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా నియమించి గౌరవించారు.గత నెలలో తిరిగి నాకు రెన్యూవల్ కూడా చేశారు. ఇప్పుడు కీలకమైన చేవెళ్ల

8 లో



## తెలంగాణ బతుకుల్లో

# మార్పు రాలేదు

### తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై

**హైదరాబాద్, నేటిధాత్రి :** తెలంగాణ ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని భారతీయ జనతా పార్టీ తమిళనాడు

8 లో

# కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది



- రాహుల్ పిల్ల చేష్టలు..మోడీ గ్యారెంటీల మధ్య పోటీ
- తెలంగాణలో 10సీట్లకు పైగానే గెలుస్తున్నాం
- భువనగిరి సభలో అమిత్ షా విమర్శలు

**భువనగిరి, నేటిధాత్రి :**
రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ

8 లో



## శంకరమ్మ కుటుంబ త్యాగం

# కాంగ్రెస్ మరవదు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ

8 లో

## జీవన్ రెడ్డికి అనవసరంగా

# ఎంపీ టికెట్ ఇచ్చారు

### రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు

**డెస్క్, నేటిధాత్రి :**
నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి పట్ల ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రేణుకా చౌదరి మాట్లాడుతూ.. జీవన్ రెడ్డికి అనవసరంగా నిజామాబాద్ ఎంపీ టికెట్ ఇచ్చారని పేర్కొన్నారు.
మండవ వెంకటేశ్వర్ రావుకు నిజామాబాద్ టికెట్ ఇవ్వాల్సి ఉండే. ఆయన అక్కడ స్థానికులు. అక్కడ్నుంచి ఇక్కడ మైగ్రేట్ అంటే ఖమ్మం కార్యకర్తలు ఒప్పుకోలేదు. వాస్తవానికి మండవ వెంకటేశ్వర్ రావు నిజామాబాద్ టికెట్ ఇవ్వాల్సింది. జీవన్ రెడ్డి అల్రెడీ సిట్టింగ్ ఎమ్మెల్సీ. అనవసరంగా ఇప్పుడు రెండు సీట్లు గెలికినట్లు అయింది. ఇక ఖమ్మం ఎంపీ సీటు భట్టి విక్రమార్క భార్యకు, తుమ్మల నాగేశ్వర్ రావుకు కుమారుడికి ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు కార్యకర్తలు ఒప్పుకోలేదు అని రేణుకా చౌదరి స్పష్టం చేశారు.

# సరూర్‌నగర్‌లో కాంగ్రెస్ సభ అట్టర్‌ప్లాప్..

### రాహుల్ గాంధీ మీటింగ్‌కు జనాలు కరవు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ సభ అట్టర్ ప్లాఫ్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్‌గాంధీ పాల్గొన్న ఈ సభకు జనాలు కరవయ్యారు. సభ ప్రారంభమైనప్పటికీ జనాలు ఎవరూ రాకపోవడంతో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. జనం లేకపోవడంతో స్టేజి ఎక్కడానికి ఇష్టపడని రాహుల్ గాంధీ చాలాసేపటి వరకు క్యారవాన్‌లోనే కూర్చుండిపోయారు.
ఆ తర్వాత కాసేపటికే రాహుల్ గాంధీ స్టేడియం మీదకు వచ్చి ప్రసంగించారు. ఆ సమయంలోనూ ఖాళీ కుర్చీలే దర్శనమివ్వడంతో పట్టుమని పది నిమిషాలు కూడా రాహుల్‌గాంధీ తన ప్రసంగాన్ని కొనసాగించలేరు. ఆదరబాదరాగా ప్రసంగం ముగించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా, సభలో జనాలు లేక కుర్చీలు వెలవెలబోవడంతో కాంగ్రెస్ నేతలు ఒకింత అసంతృప్తికి గురైనట్లు తెలుస్తోంది.

# ముగిసిన పట్టభద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు

### నేడు నామినేషన్ల పరిశీలన..27న ఎన్నిక

**వరంగల్, నేటిధాత్రి :**
నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు గురువారంతో నామినేషన్ల గడవు ముగిసింది. మే10నుంచి నామినేషన్ల పరిశీలన ప్రారంభం అవుతుంది.13 వరకు ఉపసంహరణ గడువు ఉంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి

8 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
10-05-2024 శుక్రవారం

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం.

**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**

రామాయంపేట పట్టణ శివారులోని జాతీయ రహదారి హైవే 44 పై గుర్తుతెలియని శవం లభ్యమైనట్లు రామాయంపేట ఎస్సై రాజేష్ తెలిపారు. పట్టణ శివారులోని మల్లన్న గుట్ట సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మరణించినట్టు తెలిపారు. ఎవరైనా ఈ మృత దేహానికి సంబంధించిన వివరాలు తెలిస్తే రామాయంపేట పోలీస్ స్టేషన్లో తెలుపాలని ఆయన పేర్కొన్నారు.



# 10వ తారీఖున కేసీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలి

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ పడిగల మానస రాజు మాట్లాడుతూ పదవ తారీఖున తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కరీంనగర్ పార్లమెంటరీ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కి మద్దతుగారోడ్ షో నిర్వహిస్తున్న సందర్భంగా మండలం నుండి భారీ ఎత్తున హాజరై రోడ్ షోని విజయవంతం చేయాలని ఎంపీపీ పడిగల మానస రాజు మాజీ సర్పంచ్ అనిత రవి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బొట్టు పెడుతూ కేసీఆర్ రోడ్ షో కి రావాలని ఆహ్వానించారు అలాగే కరీంనగర్ పార్లమెంటరీ అభ్యర్థి బి వినోద్ కుమార్ని గెలిపించాలని ఆయన ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్



నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కేంద్రంలో తెలంగాణ నినాదాన్నిగట్టిగా వినిపించారని ఎంతో ఉన్నత విద్యావంతుడైన వినోద్ కుమార్ కి ఓటు వేసి మన కరీంనగర్ నియోజకవర్గం ను అభివృద్ధి పరచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి కోడం సంధ్యారాణి ఏఎంసీ మాజీ డైరెక్టర్ రోజా జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామ గౌడ్ విజయ్ శివ రమేష్ బాలకృష్ణ మహేష్ మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భూ వివాదంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ



**హైదరాబాద్, నేటిధాత్రి:**

భూ వివాదంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పరస్పరం కర్రలతో దాడికి పాల్పడడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైసిరెడ్డిపల్లిలో గురువారం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను శాంతింపజేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సూట్ కేసులకు అమ్ముడుపోయిన నాయకులతో పార్టీకి నష్టం లేదు

- ➤బిచెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- ➤ఎంపీగా ఒక అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా..
- ➤పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్





**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** నిన్నటి వరకు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగి నేడు సూట్ కేసులకు అమ్ముడుపోయి ఇతర పార్టీలలో చేరే నేతలతో మనకు పనిలేదని, పార్టీకి నష్టం లేదని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలే తప్ప ప్రజలకు నాయకులు చేసింది ఏమీ లేదనిఅన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా సరే పథకాలు అమలు కావడం లేదని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని, ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పరిపాలననే కోరుకుంటున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కోట్లు ఉన్న వ్యక్తికి కార్మిక వ్యక్తికి మధ్య పోటీ జరుగుతుందని అన్నారు. వివేక్ ది కుటుంబ పాలన కాదా అని దుయ్యబట్టారు. కోట్లు పెట్టి ఎంపీ టికెట్ కొనుక్కున్నారని అన్నారు. ఎంపీ అభ్యర్థిగా ఒక్క అవకాశం కల్పించాలని కొప్పుల ఈశ్వర్ ప్రజలను కోరారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంభగౌని సుదర్శన్ గౌడ్, డాక్టర్ రాజా రమేష్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతదేహానికి కుటుంబ సభ్యులను పరామర్శించిన జి ఎస్ ఆర్



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ భార్య లీలా మృతి చెందగా మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీరి వెంట గణపురం మండల వైస్ ఎంపీపీ విడుదినేని అశోక్ మండల అధ్యక్షుడు వేపాక రాజేందర్ గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోట మియా నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# ఆర్థిక సహాయం అందజేత



**రామయంపేట (మెదక్) నేటిధాత్రి:**

మెదక్ జిల్లా రామయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి గాలి దుమారంతో కూడిన భారీ వర్షం పడింది. తీవ్ర గాలి దుమారం వల్ల గ్రామానికి చెందిన ముచ్చర్ల బాలరాజు, మొగుళ్ల మల్లేశం లకు చెందిన ఇంటి పై కప్పు రేకులు ఎగిరిపోయి పక్కనే ఉన్న పంట పొలాల్లో పడ్డాయి. దీంతో వారింట్లో ఉన్న సామాన్లు మొత్తం తడిసిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వెంకు గారి రాజిరెడ్డి బాధిత కుటుంబాలకు ఒక్కరికీ రు.5000/- చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి స్వామి, బండారి అర్జున్, పడమటి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెలుతున్న కాంగ్రెస్

➤మండలంలో కాంగ్రెస్ జోరు..బీఆర్ఎస్ బేజారు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తుంది. మండలంలోని వివిధ గ్రామాలలో నాయకులు నిర్వహిస్తున్న ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ జోరు మీదు ంటే.. బీఆర్ఎస్ చతికిలపడిపోయింది. మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సాంబయ్య నేతృత్వంలో గురువారం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికాంంలోకి రాగానే తెలంగాణలో ప్రజా పాలన మొదలైందని, ప్రజల స్థితిగతులు మారుతున్నాయని, 6 గ్యారంటీలలో



ఐదు గ్యారంటీలు అమలవుతున్నాయని, ఈ గ్యారెంటీ పథకాలతో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు.

# కాంగ్రెస్ తోనే యువతకు మంచి భవిష్యత్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**

పార్లమెంట్ పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో హుజురాబాద్ కాంగ్రెస్ లో మరింత జోష్ పెరిగిందనీ.. వరుసగా బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనీ... వీరికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ కండువా కప్పి పార్టీలోకి బుధవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, సమాజంలో యువతకు రాజకీయాలలో మంచి భవిష్యత్తు ఉందని. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్దపీట వేస్తుందని. యువకులు రాజకీయాలకు ఆకర్షితులు, సమాజం పట్ల సానుకూల దృక్పథంతో సేవ చేయడానికి ముందుకు రావడం శుభపరిణామని, సేవ చేయడానికి ముందుకు వచ్చేవారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత వుంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన యువజన నాయకులు చిన్నాల శ్రీకాంత్- కార్తీక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపే మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి ప్రజల పట్ల తమకున్న కమిట్మెంట్ ని చూపెట్టారన్నారు.హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోటే సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ ఇచ్చి హుజురాబాద్ అభివృద్ధికి మా వంతు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్లపల్లి నాగరాజు, రాకేష్, వినయ్, రంజిత్, రమణ, వంశీ, సాయికృష్ణ, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

# నేడు నారాయణపేటకి రానున్న నరేంద్రుడు




**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**

ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం రోజు నారాయణపేటకి రానున్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి. డీకే అరుణమ్మ కు మద్దతుగా నారాయణపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. బహిరంగ సభకు 50 వేల మందిని సమీకరించేందుకు పార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి జనాన్ని తరలించేందుకు ఆ పార్టీ వర్గాలు సన్నహాలు ముమ్మరం చేస్తున్నారు.

# కార్మిక శాఖ సంక్షేమ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్మిక శాఖలో 23 24 సంవత్సరంలో 5582 కార్మికుల భావన ఇతర నిర్మాణ కార్మికులుగా నమోదు చేసుకున్నారని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద తెలిపారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇప్పటివరకు లబ్ధి పొందిన కార్మికుల వివరాలు వివాహ బహుమతి 156 మంది రూపాయలు 46.85.928/ ప్రసూతి ప్రయోజనం 384 మంది రూపాయలు 1.15.34.592/ సహజ మరణం ఉపశమనం అంత్యక్రియలు ఖర్చులు 94 మంది మంజూరు కాబడిన నిధులు రూపాయలు 1.24.83.648/ ప్రమాదశాస్తు మరణం ఉపశమనం అంత్యక్రియలు ఖర్చులు 12 మంది మంజూరు కాబడిన నిధులు 75.60.456/ ఆసుపత్రిలో చేరి ఉపశమనం చెందినవారు 12 మంది మంజూరు కాబడిన నిధులు 2=70.760/ రూపాయలు మొత్తం జిల్లాలో 668 మంది లబ్ధి పొందినారు మంజూరు కాబడిన నిధులు రూపాయలు 3.65.35.384/ అని తెలిపారు భవన నిర్మాణ కార్మిక కార్డు లేబర్ కార్డు యొక్క ప్రయోజనములు వివాహ కానుక మహిళ కార్మికురాలి




వివాహం కార్మికులకు ఇద్దరు కుమార్తెల వివాహం సందర్భంగా ఒక్కొక్కరికి 30000 కానుకగా ఇవ్వబడును ప్రసూతి సహాయం మహిళా కార్మికురాలకు కార్మికునికి భార్యకు. కార్మికుల ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి 30,000 ఇవ్వబడును ప్రమాదశాస్తు మరణించిన కార్మికుని కుటుంబ సభ్యులకు రూపాయలు 6 లక్షలు అంత్యక్రియల నిమిత్తం ముప్పై వేయిలు మొత్తం 6 లక్షల 30000 ఆర్థిక సహాయం అందజేయబడును సహజంగా మరణించిన కార్మికుని కుటుంబ సభ్యులకు ఒక లక్ష అంత్యక్రియలకు నిమిత్తం 30 వేయిలు మొత్తం ఒక లక్ష 30 వేలు ఆర్థిక సహాయం అందజేయబడింది ప్రమాదశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి రూపాయలు 5 లక్షలు ఆర్థిక సహాయం అందజేయబడును ప్రమాదశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయబడును ఎంప్లాయిస్ కంపెన్సేషన్ యాక్ట్ ప్రకారం అంగవైకల్యం శాతాన్ని బట్టి ఆర్థిక సహాయం అందజేయబడును అని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినోద తెలిపారు

# నరేంద్ర మోడీకి స్వాగతం పలికిన జీడి మల్లేష్

**జమ్మికుంట (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**

బుధవారం రోజున బిజెపి బహిరంగ సభకు వేములవాడకు వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి హెలిప్యాడ్ వద్ద బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ స్వాగతం పలికారు. నరేంద్రమోడీకి స్వాగతం పలకడానికి అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని..అంత గొప్ప నాయకున్ని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని. ఈ అవకాశం కల్పించిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్కి, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గార్లకు మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
10-05-2024 శుక్రవారం



# మండే ఎండలో మనవత్వంతో మంటను ఆర్పిన ఎస్సై

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం మైలారం గ్రామ శివారులోని అమ్మిరెడ్డి సుధాకర్ రెడ్డి మొక్కజొన్న చేనులో వున్న ట్రాన్స్ ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించి మక్క జొన్న పొరుక అంటుకొని సుమారు 10 ఎకరాల వరకు అంటుకోగా వెంటనే శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ మరియు పోలీస్ కానిస్టేబుల్ సాధన్‌లు మరియు చుట్టు పక్కల రైతులు సంఘటన స్థలాన్ని చేరుకొని పచ్చి పొరకాల సహాయంతో మంటలను అర్పినారు. రైతులకి ఎలాంటి నష్టం జరగలేదు. ఈ



కార్యక్రమంలో ఎస్సై ప్రమోద్ కుమార్, సాధన్ చేసిన పనికి చుట్టు పక్కన రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యాధికారులు తనిఖీలు

- గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.
- నర్సంపేట న్యూరో సెంటర్ ఆసుపత్రిలో ఒక డాక్టర్‌కు బదులుగా మరో డాక్టర్ వైద్యం.
- జననీ,కరుణశ్రీ,నర్సంపేట న్యూరో సెంటర్ ఆసుపత్రులల్లో తనిఖీలు..
- పలు ఆసుపత్రులకు నోటీసులు జారీ..
- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్





**నర్సంపేట, నేటిధాత్రి :**
గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అనవసరమైన భ్రూణ హత్యలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య డిప్యూటీ అధికారి డాక్టర్ ప్రకాష్ హెచ్చరించారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డుకు గల జనని ఆస్పత్రి నెక్కొండ రోడ్డు లోని నర్సంపేట న్యూరో సెంటర్ అలాగే కరుణశ్రీ ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు ఆసుపత్రిలో రికార్డులను తనిఖీలు చేశారు. పట్టణంలోని కరుణశ్రీ ఆస్పత్రిలో ఒక మహిళకు అధికార రక్తస్రావం వలన అబార్షన్ తోపాటు గర్భసంచి తొలగించాలని ఆరోపణలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అధ్వర్యంలో వైద్యాధికారుల బృందం తనిఖీలు నిర్వహించారు. ఈమధ్య కరుణశ్రీ హాస్పిటల్ లో జరిగిన సంఘటన పట్ల ఆరా తీయగా ఆ గర్భిణీ స్త్రీకి సంబంధించిన కేసు వివరాలను పరిశీలించి యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినట్లు డిప్యూటీ డిఎం హెచ్ ఓ తెలిపారు. ఇటీవల నర్సంపేట పట్టణంలో నర్సంపేట న్యూరో హాస్పిటల్ ఏర్పాటు కాగా ఆ ఆసుపత్రిని పరిశీలించగా అందులో ఉండవలసిన డాక్టర్లు అందుబాటులో లేనందువలన వారి బదులుగా వేరే డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తున్నారని నిర్ధారణ అయ్యిందని కాగా సిబ్బంది ద్వారా హాస్పిటల్ మేనేజ్ మెంట్ కు నోటీసులు ఇవ్వటం జరిగిందన్నారు.
వరంగల్ రోడ్డుకు గల జనని ఆసుపత్రినీ వైద్యాధికారులు ఆకస్మితంగా తనిఖీ చేసి ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. అలాగే ఆసుపత్రికి సంబంధించిన సేవల్లో డాక్టర్లు,పారామెడికల్ సిబ్బంది మాత్రమే సేవలందించాలని తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా అనుమతి లేని ఆసుపత్రులు నడిపిన అనుమతిలేని డాక్టర్లు వైద్యం చేసిన వారిపైన తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. ఎవరైనా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అనవసరమైన భ్రూణ హత్యలు చేసిన మరియు అనవసర సిజేరియన్ ఆపరేషన్లు చేసిన వారు శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. ఆయా ఆసుపత్రుల లోపాల వివరాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని, కరుణశ్రీ ఆసుపత్రి నర్సంపేట న్యూరో సెంటర్ ఆసుపత్రి లకు నోటీసులు ఇచ్చినట్లు డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ వివరించారు.
ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డీ కంప్యూటర్ నాగరాజు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

**పరకాల, నేటిధాత్రి :**
రాబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పరకాల రూరల్ మండలం కామారెడ్డి పల్లి గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనుల వద్ద ఉపాధి కూలీలను కలిసి గత 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయవలసిందిగా ఓటరు మహాశయులను కోరారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో 61,62 బూత్ అధ్యక్షులు కోరే సురేష్, తండ కుమారస్వామి,సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ చిర్ర చక్రపాణి,జిల్లా మెడికల్ కన్వీనర్ కాసగాని రాజ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు జన్ను లింగయ్య, ఓబీసీ మోర్చా కార్యదర్శి దానం ఓదెలు,బీజేవైఎం నాయకులు కాసగాని సాయి కుమార్, బీజేవైఎం



నాయకులు తడుక సురేష్,గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ప్రమోద్ కుమార్,సీనియర్ నాయకులు మల్లారెడ్డి,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు నేలకొరిగిన అరటి తోటలు

## అకాల వర్షాలతో అన్నదాతకు కన్నీళ్లు... పట్టించుకోని అధికారులు





**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రైతులు అకాల వర్షాలు అన్నదాతను నిలువునా ముంచాయి వాతావరణం మార్పులో భాగంగా ఈదురు గాలులు వచ్చాయి వీటికి తోడుగా మండల పరిధిలో బలమైన ఈదురు గాలులతో పాటు చిన్నపాటి వర్షం కురిసింది ఈదురు గాలుల దెబ్బకు కొప్పుల గ్రామంలోని పలువులు రైతులు సాగుచేసిన అరటి చెట్లు నేలను వాలాయి. ఉద్యాన పంటలైన తీవ్ర ప్రభావం చూపింది. అరటి పంట చేతికి వచ్చే సమయంలో ఈదురు గాలులతో అరటి చెట్లు పడిపోయాయి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే పంటను అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట నష్టం అంచనా వేయడానికి అధికారులు క్షేత్రస్థాయి పరిశీల నలను చేయక పోవడంపై అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామలకోటి అలువాల రాములు సాగు చేస్తున్న ప్రకృతి ఈదురుగాలుల బీభత్సానికి ఉద్యానవన పంట అరటి చెట్లు నెలకొరికినట్లు తెలిపారు ఈ నష్టాన్ని అంచనా వేసి పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పరకాలలో శూన్య నీడ ప్రయోగం చేసిన యాక్ టీమ్



**పరకాల, నేటిధాత్రి :**
మనం ఎండలో ఎక్కడికి వెళ్లినా,నిల్చున్నా,కూర్చున్నా మన నీడ మనకు కనబడుతోంది అయితే సూర్యుడు భూమి చుట్టూ తిరుగుతున్న క్రమంలో ఏడాదికి రెండుసార్లు సూర్యుని కిరణాలు మనిషికి నడి నెత్తి మీద పడుతూ రెండు మూడు నిముషాలు నీడ మాయమవుతుంది. దీనిని శూన్య నీడ దినం అంటారు. అయితే ఈ ఏడాది మే 9న గురువారం కూడా మధ్యాహ్నం12 గంటలకు శూన్య నీడ దినంగా పరకాలలో గ్రంథాలయం వద్ద యూత్ ఫర్ యాంటీ కరప్షన్ టీమ్ కూడా ఆ విషయాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు. ఇలా శూన్య నీడ దినోత్సవం రోజున నీడ కనపడక పోవడం సరదాగా అనిపించింది అని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వరంగల్ రీజనల్ అధ్యక్షుడు. సూర. రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యాక్ సభ్యులు నూతన్ కుమార్, యాట. రాజేందర్,కుమార్, విశ్వనాథం, గ్రంథ పాలకుడు. రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశరాజుపల్లి శివారులో గుర్తు పట్టలేని కుళ్లిపోయిన శవం

**కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా కమలా పూర్ మండలములోని దేశరాజుపల్లి గ్రామ శివారులో కుళ్లిపోయి గుర్తు పట్ట వీలుకాని మగ వ్యక్తి శవాన్ని కనుగొన్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. తెల్లని గడ్డం,తెల్లని తల వెంట్రుకలు కలిగిన వ్యక్తి వయస్సు సుమారు 65, 70 సంవత్సరాలమధ్య ఉండొచ్చని,శవం పక్కనే (ఆడవారు ధరించే) గులాబి కలర్ చెప్పులు,నీలి రంగు షర్ట్,నీలి తెలుపు రంగు గీతలు కలిగిన టవల్ కనుగొన్నట్లు, అట్టి శవాన్ని ఎంజీఎం మార్చురీ గదిలో భద్రపరచినట్లు తెలిపారు. మృతుడి యొక్క ఆచూకీ తెలిసిన వారు 871268 5125, 5249,5014 పోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.



# ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చైతన్య కార్యక్రమం



**నర్సంపేట, నేటిధాత్రి :**
నియోగదారులు, స్వచ్చంద సంస్థల సమాఖ్య అధ్వర్యంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు గాను ఓటరు చైతన్య కార్యక్రమం నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్ బస్ స్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగ దారుల సంఘాల సమాఖ్య కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్,స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్,ఎర్రబోయిన రాజశేఖర్ లు యువజన సంఘం నాయకులు ఆబోతు రాజు,నాగేల్లి సారంగం,కాసుల వెంకటాచారి పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను100 శాతం ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.

# వేసవి ఎండల దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి తగ్గిన వసతులు కల్పించాలి

## పీఆర్‌టీయు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్

**నడికూడ, నేటిధాత్రి:**
రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు పైన నమోదవుతున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించడానికి ప్రతి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు పోలింగ్ స్టేషన్‌లలో కూలర్లను ఏర్పాటు చేయాలని పిఆర్టియు నడికూడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని,ఎన్నికల సిబ్బందిని పోలింగ్ స్టేషన్ లకు తీసుకు వెళ్లే వాహనాలు ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచాలని,రిసెప్షన్స్ సెంటర్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో మరియు పోలింగ్ స్టేషన్ లలో తప్పనిసరిగా కూలర్లు, చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండే విధంగా, ఉద్యోగ,ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ అదే రోజు అందజేసేలాగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణంలో సొంత ప్రాంతాలకు వెళ్లే విధంగా



వాహనాల సౌకర్యం కల్పించాలని ఆయన ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రజల మద్దతుతోనే బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండలంలో బిఆర్ఎస్ వర్గ పోరు షురూ అయింది. ఒకవైపు గండ్ర దంపతుల వర్గం మరోవైపు మాజీ స్పీకర్ మధుసూదన చారి వర్గం. ఎవరి వర్గం వారు లోకసభ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గండ్ర దంపతుల వర్గం కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ వర్గం దాదాపుగా ఖాళీ కాబోతున్నది. చారి వర్గం మళ్లీ పుంజు కుంటున్నది. చారి వర్గం బలం నిరూపించుకునేందుకు శాయంపేట, మైలారం, జోగంపల్లి, సాధన పల్లి, రాజు పల్లి, కాట్రపల్లి, నేరేడుపల్లి వివిధ గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వరంగల్ పార్లమెంటరీ అభ్యర్థి సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలలో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని చారి వర్గం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం రవీందర్, బగ్గి రమేష్, నిమ్మల మహేందర్, గణేష్, రాజ మహమ్మద్, అడప ప్రభాకర్ కొమ్ముల శివ, సారయ్య బే రుగు రాకేష్, వెంకట్రాం, మాధవరావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బీజేపీ వస్తే భవిష్యత్తు ఉండదు

## టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్.

**నర్సంపేట, నేటిధాత్రి :**
కేంద్రంలో బీజేపీ పార్టీ మరోమారు అధికారంలోకి వస్తే దేశంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీలకు భవిష్యత్తు ఉండదని అలాగే దళితులకు గిరిజనులకు బీసీలకు రాజ్యాంగం ద్వారా దక్కాల్సిన హక్కులు పోయే ప్రమాదముందని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7,8,10,11,18,19 వార్డుల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొన్నారు.





మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ గెలుపు కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఎప్పుడు మార్చి రిజర్వేషన్లు రద్దు చేద్దామని చూస్తుందని ఆరోపించారు. బీజేపీకి ఓటు వేస్తే మన గొంతు మనమే కోసుకున్నట్టేనని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి పొరపాటున ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్టేనని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ప్రజల నిర్ణయాలకు అనుగుణంగా ప్రజా పాలన అందిస్తుందని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆదరణతో తిరిగి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాట రఘు, పంబి వంశీకృష్ణ, జూలపెల్లి రాజేశ్వర్ రావు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్, చింతల క్రాంతి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కొల్లూరి మధుకర్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోతరబోయిన చంద్రమౌళి నాయకులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్‌ను గెలిపిద్దాం.. రాజ్యాంగాన్ని కాపాడుదాం...

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం అని మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని కోరుతూ నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ లో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ బిజెపి, బీఆర్ఎస్ ఒకటేనని బీఆర్ఎస్ కు ఓటేస్తే అది బిజెపికే పోతుందని అన్నారు. ఇందిరమ్మ వారసుడు రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, ఎన్ఎస్ఈఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, బీసీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, యువజన నాయకులు దేశి సాయి పటేల్, డివిజన్ అధ్యక్షులు కోయా శ్రీనివాస్, కార్యదర్శి తొగరు దేవేందర్, యూత్ అధ్యక్షులు జిజుల కార్తీక్, యూత్ నాయకులు దేశీ సందీప్, రాస మల్ల బాలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లక్ష్యం.. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం

- చేతి గుర్తుకు ఓటు వేసి కడియం కావ్యను గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్



**శాయంపేట, నేటిధాత్రి:**
పదేళ్ల ప్రధాని మోడీ పాలనలో హిందూ, ముస్లిం ప్రజల మధ్య వైశ్యామ్యాలను పెంచుతూ మూడోసారి తమకే దేశంలో అధికారం కావాలని కోరుతున్న బిజెపికి మళ్ళీ అధికారం ఇస్తే నియంతృత్వ పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ, సిపిఎం నాయకులు రాజ్ కుమార్, బందు సాయిలు తో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మాట్లాడారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గిన పెట్రోల్, డిజిల్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలను ఎందుకు కట్టడి చేయలేదని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం మణిపూర్లో మహిళలను అవహేళన చేస్తూ రోడ్లపై తిప్పిందని, అంతేకాకుండా అనేక మందిపై అత్యాచారాలు జరిపించి హత్యలు చేపించిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలోకి రావడానికి ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతులు ఆదాయం రెట్టింపుచేయడం, నల్లధనాన్ని వెలికి తీయడం, ఇల్లు లేని పేదలకు సొంతిల్లు నిర్మాణం ఇలాంటి హామీలు ఇచ్చి కేంద్రం పదేళ్ల కాలంలో విస్మరించిందని ఆరోపించారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించి, రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజా సంపాదన మొత్తం ప్రైవేటుపరం చేస్తూ దేశాన్ని సంక్షోభాన్ని గురి చేస్తుందని సిపిఐ, సిపిఎం నాయకులు బంద్ సాయిలు, రాజ్ కుమార్ ఆరోపించారు. సిపిఐ సిపిఎం పార్టీలు మద్దతు మద్య తెలుపుతున్న ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యం నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధికార ప్రతినిధి చిందం రవి, అయ్యన్ టి యు సి మండల అధ్యక్షుడు మారేపల్లి రాజేందర్, నాయకులు వరదరాజు, వల్పదాసు రాము, ఎండి సాదిక్, కమ్యూనిస్టు నాయకులు అనుకారి అశోక్, ఎండి ఉస్మాన్, రమ, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సామాగ్రి పంపిణీకి ఏర్పాట్లను చెయ్యాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**

పోలింగ్ సామగ్రి పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ ఇక్కడి నుండి మెటీరియల్ సరఫరా చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. మెటీరియల్ పంపిణీకి సెక్టార్ అధికారులను నియమించామని అన్నారు. మొత్తం 30 సెక్టార్లుగా విభజించి మెటీరియల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఒక్కో పోలింగ్ బూతుకు ఒక పిఓ, ఎపిఓ, ఇద్దరు ఓపిఓలను నియమించామని, అదనంగా రుజర్వ్ సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. 13 వ తేదీన సిబ్బందికి ఎన్నికల సామగ్రి సరఫరా సందర్భంగా స్టేడియంలో టెంట్స్, కూలర్స్ ఏర్పాటుతో పాటు సిబ్బంది కౌంటర్లు గుర్తించడానికి వీలుగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంపిణీ కేంద్రంలో. సురక్షిత మంచినీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఇబ్బందులకు గురికాకుండా అత్యవసర చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా గ్రౌండ్ దగ్గరలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదా గిరిజన బాలికల



ఆశ్రమ పాఠశాలలను అందుబాటులో ఉంచాలని, వర్షం కురిస్తే ఎన్నికల సిబ్బందిని అక్కడికి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గ్రౌండ్ లో విద్యుత్ అంతరాయం రాకుండా నిరాటంకంగా విద్యుత్తు సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు ప్రత్యాన్మయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని సింగరేణి అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ప్రదీప్ సిఐ నరేష్ కుమార్ మునిసిపల్, రెవిన్యూ, సింగరేణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని కార్మికులతో ముచ్చటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**జైపూర్, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం ఓపెన్ కాస్ట్ బొగ్గు గనిని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజున చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సందర్శించి కార్మికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బొగ్గు గనుల పాత్ర మరియు కార్మికుల చేయూత ఎంతగానో ఉందని, కాంగ్రెస్ పార్టీ కార్మికుల శ్రేయస్సుకు పెద్దపీట వేస్తుందని, స్వర్గీయ గడ్డం వెంకట్ స్వామి కార్మికుల శ్రేయస్సు కోసం జీవితాంతం ఎంతగానో కృషి చేశారని, ఆయన అడుగుజాడలలోనే నడుస్తూ కార్మికులకు అన్ని వేళలా అండగా ఉంటామని,అన్ని రకాల సౌకర్యాలను రక్షణ చర్యలను సింగరేణి సంస్థ ద్వారా అందేలా చూస్తామని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి అలా వస్తే ఇంకా ఎంతో అభివృద్ధి దిశగా తెలంగాణ రాష్ట్రం ముందుకెళు ందని, అందుకని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, టిజిఎసి కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావ్,ఏఐటీయూసీ నేత వి. సీతారామయ్య మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బొగ్గు గని కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్యని గెలిపిం చాలి



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలో గల పలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావు ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు లక్ష మెజారిటీ గేలిపి%శీ%చాలి.కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు కొత్త పాత తేడా లేదు.ప్రతి ఒక్కరూ సమన్వయ ంతో పనిచేయాలి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ నాయకు లు కార్యకర్తలు హస్తం గూటికి చేరుతున్నారు చేరిన వారంద రికీ కృతజ్ఞతలు తెలిపారు.మీ అందరిని కాపాడుకునే బాధ్యత మాది భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని బిజెపికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపికి ఓటు వేస్తే మన భవిష్యత్తుకు మనమే గోతి తీసుకున్న వాళ్లమవుతామని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని రాజ్యాంగాన్ని మారు స్తారని ఓటు హక్కును రద్దు చేస్తారని తెలిపారు.దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య మెజార్టీ కోసం పనిచేయాలని పిలుపు నిచ్చారు.కష్టపడే ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుని వలె కష్టపడి పనిచేసే భూపాలపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు లక్ష మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, బూత్ నాయకులు,మహిళా నాయకులు, యూత్ నాయకులు, ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి



**నర్సంపేట, నేటిధాత్రి:**

జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని, సిపిఎం పార్టీ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిపించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ కోరారు.నర్సంపేట పట్టణంలోని 9,10,17,18,23, వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ అట్టడుగున వ్యవసాయ కార్మికులు, దళిత కార్మికులు, నిరుద్యోగం విద్య వైద్యం లాంటి అనేక సమస్యలను విస్మరిస్తూ దేశంలో ప్రజలు నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బ్యాంకింగ్ బిఎస్ఎన్ఎల్ విమానయాను రైల్వేలను బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కోసం అలాగే ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు,నాయకులు జగన్నాధం కార్తీక్, కలకోట అనిల్, ఎండి ఫరిదా, ఉదయగిరి నాగమణి,నిమ్మల బోయిన రమేష్,విలియం కేరి, యాకలక్ష్మి, ఐటిపాముల వెంకన్న, కొండి మల్లయ్య,తోటకూరి రజిత,తాళ్లపెల్లి ప్రవళిక, మద్దెల నాగరాజు, సరిత రాధిక ప్రియాంక మల్లేష్,మహేష్,రజిత, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి ద్విచక్ర వాహనదారుడు మృతి

**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**

మెదక్ జిల్లా రామయంపేట్ మండలం అక్కన్నపేట గ్రామ శివారులో రైల్వే పట్టాల వద్ద పట్టలు దాటుతున్న ఒక ద్విచక్ర వాహనానికి అతివేగంగా వచ్చి రైలు ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు తనికుల ద్వారా విషయం తెలుసుకున్నరైల్వే పోలీస్ శాఖ ఘటన స్థలాన్ని చేరుకొని కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామం శంకర్ తండా మాలోత్ ప్రకాష్ అనే వ్యక్తి గుర్తించారు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించారు







# ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**భద్రాచలం, నేటిధాత్రి:**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిపిఎం జాతీయ నాయకులు వెంకట్ పినపాక భద్రాచలం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెల్ల వెంకటరావు , డిసిసి అధ్యక్షులు వీరయ్య సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ జిల్లా నాయకులు ఎలమంచి రవికుమార్ మచ్చ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్ నామిషన్



**నర్సంపేట, నేటిధాత్రి:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి స్వతంత్ర అభ్యర్థిగా నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండలానికి చెందిన గజ్జి దయాకర్ నల్లగొండ రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 27 న జరిగే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ ఓట్లను ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరు విధిగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా వారి ఓట్లను సద్వినియోగం చేసుకోవాలని రాజకీయ పార్టీలు చేసే అన్యాయాలను ఎండగట్టే ధీరులుగా తయారవ్వాలని యువ రాజకీయాలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ గౌడ్ ను పరామర్శించిన , సీఐ నరేష్ కుమార్

**గణపురం, నేటిధాత్రి:**

గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ ను గురువారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. మల్లికార్జున్ గౌడ్ సతీమణి మామిండ్ల లీల బుధవారం అకాల మృతి చెందడంతో ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె ఘటించారు.



# కాంగ్రెస్ లక్ష్యం.. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం.

➢రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయం .

➢కడియం కావ్యను ఎంపీగా గెలిపిద్దాం.

**చిట్యాల, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గురువారం రోజున మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాటాడుతూ... పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మార్చుతారని, రిజర్వేషన్లు మార్చే కుట్ర జరుగుతుందన్నారు. మన దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ఇప్పుడు ఆ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలని కోరారు. 13- 05-2024 రోజున జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యలి చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను



అమలు చేశామని గుర్తు చేశారు. ఈ సమావేశంలో యూత్ ముఖ్య నాయకులతో పాటు చిట్యాల మండలంలోని ఆయా గ్రామాల యూత్‌కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# వెంకట్‌రామ్ రెడ్డి గెలుపు ఖాయం

**నిజాంపేట, నేటిధాత్రి:**

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామిరెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని మండల యూత్ ప్రెసిడెంట్ రాజు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు కాబట్టి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు అలాగే నిజాంపేట మండలం మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ తోనే



సాధ్యమని ఆయన అన్నారు

# వివిధ పార్టీల నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ చేరికలు



**భద్రాచలం, నేటిధాత్రి:**

ఈరోజు భద్రాచలంలో కేకే ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లో కాంగ్రెన్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు నియోజకవర్గం లో 500మంది నాయకులు, కార్యకర్తలు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పోదాం వీరయ్య చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారిలో కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రజీనికాంత్, అరికెల తిరుపతిరావు, తాళ్ల రవికుమార్, కూరపాటి ప్రసాద్ రాజు, కొప్పుల శ్రీను, కాపుల శ్రీను, బండారు కృష్ణ, క్రాంతి, ఫయాజ్ మరియు మహిళా నాయకురాలు జాస్తి గంగాభారతీ, పిట్టల లక్ష్మీకాంతం,కేతినేని లలిత, %జుశ వీుజ% జ్యోతి, సుజాత , కాసింబి, మైధిలిబి, విజయలక్ష్మి, శారద, రసూల్ బి, మరియు అనేకమంది మహిళా నాయకులు జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ నాయకులు ఎస్.కె రసూల్, తోటకూరల రవి శంకర్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిర్యాల రవికుమార్, యశోద రాంబాబు, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్,అడబాల వెంకటేశ్వర్లు మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, సరెళ్ళ నరేష్, చుక్క సుధాకర్, చింతాడి చిట్టిబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షులు అలీం,%చీూఖ×% నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్, జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదిప్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, రాజేష్ , రామకృష్ణ, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# యం.పి. అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

**కూకట్పల్లి, నేటిధాత్రి:**

గురువారం రోజు ఉదయం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ తో కలసి బోయిన పల్లి డివిజన్ లోని హెచ్.ఎ. ఎల్ పార్క్ ముఖ్య నాయ కులతో మల్కాజిగిరి బి.ఆర్.ఎస్.పా ర్టీ యం.పి.అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపు కొరకు వాకర్స్ తో ముఖాము ఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్,నరేందర్ గౌడ్,మక్కల నర సింగ్ రావు,హరినాథ్ తదితరులు పాల్గున్నారు.



# జిల్లా ఎస్పీని కలిసిన ఆయిల్ మారుతి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోచన్న జాయింట్ సెక్రెటరీ కొత్తపెల్లి రాజు, తదితర సభ్యులు పాల్గొన్నారు

# దళిత క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రావాలని కోరుకుంటున్నారు



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:** వరంగల్ వెస్ట్ నియోజకవర్గం లో తెలంగాణ స్టేట్ క్రైస్తవ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ గారు వరంగల్ కు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గారు మరియు డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ పాలూరి శ్రావణ్ గారు మర్యాదపూర్వకంగా వారిని కలిసి వారికి జ్ఞాపకం అందజేశారు . రామకృష్ణ గారు మాట్లాడుతూ వరంగల్ క్రైస్తవ సంఘాలకు ఆదుకోవాలని ప్రత్యేక నిధులను కేటాయించి వరంగల్ వారిని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకురావాలని ప్రత్యేక లైబ్రరీ ప్రత్యేక క్రైస్తవ భవనాలు నిర్మించే ఏర్పాటు చేయాలని వరంగల్ క్రైస్తవులను మీరు ఆదుకోవాలని వారికీ భరోసా ఇస్తూ ప్రభుత్వం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యక నిధులు విడుదల చేయాలని కోరారు గౌరవ ముఖ్యమంత్రివర్యులు వరంగల్ రెండవ రాజధాని చేస్తా అన్నారు క్రైస్తవులను కూడా అందులో ఒక భాగంగా ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లలని క్రైస్తవులను అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వం చూడాలని దీపక్ జాన్ గారిని కోరగా వారు సానుకూలంగా స్పందించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు పరకాల నియోజకవర్గం లో జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యందు క్రైస్తవుల సంఘాలు సమావేశం అయ్యారు ఈ సమావేశములో పాల్గొన్న వరంగల్ లోక్సభ ఇంచార్జ్ రవీందర్ ఉత్తం కుమార్ ధాల్వి గౌరవ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యక్ష ప్రార్ధనలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాస్టర్ మోజేషు పాస్టర్ జయరాజ్ నాయకులు సోద రామకృష్ణ రాజనర్సయ్య హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ ఎం.వి లాజరెస్ గారు పాస్టర్ సంతోష్ గారు పాస్టర్ ఏలియా గారు థామస్ పాస్టర్ గారు పాస్టర్ మంద కుమార్ గారు మాతంగి రాజుగారు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ప్రజలు కేసిఆర్ వెంట ఉన్నారు
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సత్యవతి రాథోడ్,ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెళ్లి సందడిలా ప్రచారం చేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గుండాల మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులు,కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ చేసిన హామీలపై ప్రజలు తిరుగుబాటు చేయాలని,చేయక పోతే యుద్ధం చేయాలని అన్నారు.ఏజెన్సీలో ప్రజలు కేసిఆర్ వెంట ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ భవానీ శంకర్,మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, ఆళ్లపల్లి మండల ఇంచార్జ్ వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీను,రవీందర్ రెడ్డి,టి.రాము, అటికం నాగేశ్వరరావు, గడ్డం వీరన్న,జనగం నరసింహారావు, జాడి ప్రభాకర్, కుంజ నాగేశ్వరరావు, సుతారి సత్యం,గుడ్ల రంజిత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మారేపల్లి సుధీర్ గెలుపుకై బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**ఎన్జీవోస్ కాలనీ, (నేటిధాత్రి):** గ్రేటర్ వరంగల్ లోని 43 వ డివిజన్ మామునూరులో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపుకై బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆం ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉద్యమ నేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కేంద్రంలో పదేళ్లు పాలించిన అసమర్థపు బిజెపి పార్టీని త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పి పార్లమెంట్ లో తెలంగాణ సమస్యలపై పోరాడేందుకు మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిళా డివిజన్ అధ్యక్షురాలు మేకల రాణి, మైనార్టీ నాయకులు ఎండి జమీర్,



ఎస్సీ డివిజన్ సెల్ నాయకులు కలకోట్ల ఆనంద్, ఉద్యమకారులు ఇదా ప్రభాకర్, తిరుపతి ,రమేష్, కిషన్ కుమార్ స్వామి, కొట్టే అశోక్ యూత్ నాయకులు వడ్డేపల్లి వంశీ, వడ్డేపల్లి విజయ్, కనకం పవన్, మాతంగి సుమన్, ఈదుర కార్తిక్, ఇల్లందుల ప్రణయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మోడీ పథకాలకు ఆకర్షితులై భారీ చేరికలు,

- మరోసారి బిజెపి గెలుపుపై ధీమా,
- జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్,

**నిజాంపేట, నేటిధాత్రి:**
ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్న సేవలను, పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ అన్నారు. మెదక్ జిల్లా నిజాంపేటకు చెందిన గ్రామ వార్డు సభ్యులు తాడేం, తిరుపతి, రంగారి స్వామీలు, భీఆర్ఎస్ నాయకులు సుమారు 20 మంది గురువారం రోజున మాసాయిపేట పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు సమక్షంలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం బిజెపి పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలు మోడీ వైపు చూస్తున్నారని కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం వస్తుందని, నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఆముదరాజు, తాడెం తిరుపతి, రాంగారి స్వామిలు, సిద్ధ రాంరెడ్డి, పంజా బాబు మావురం రామచంద్రం, పోచయ్య, పంజా బాబు, గేరుగంటి బాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యల పట్ల పోరాటం చేసేపార్టీ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ



**నర్సంపేట, నేటిధాత్రి:** ఐదు దశాబ్దాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అనేక ప్రజా పోరాటాలను నిర్వహించిందని,ఫారెస్టు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు సాధించిపెట్టిందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కే,గోవర్ధన్, మహబూబాబాద్ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ పిలుపునిచ్చారు.మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి మోకాళ్ళ మురళి కృష్ణ గెలుపు కోరుతూ న్యూడెమోక్రసీ నేతలు నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్, అంబేద్కర్ సెంటర్, అంగడి సెంటర్, ద్వారకపేట సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్బంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ మతోన్మాద బిజెపి కేంద్రంలో గత పది సంవత్సరాల పాలనలో రైతు కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదనంతా కట్టబెట్టిందని అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రజల మధ్య అనేక వైశమ్యాల్యను సృష్టించి రెచ్చకొడుతుందని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలని న్యూడెమోక్రసీ పోరాడుతుందన్నారు.ఈ క్రమంలో అనేకమంది విప్లవ నాయకులు, కార్యకర్తలు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన చరిత్ర న్యూడెమోక్రసీదే వివరించారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించి సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ల మురళికృష్ణ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అరుణోద కళాకారులు చేసిన ప్రదర్శన,విప్లవ గీతాలు పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు బండి కోటీశ్వరులు, గంగుల దయాకర్ రాచర్ల బాలరాజు , నాయకులు, జక్కుల తిరుపతి గట్టి కృష్ణ వెంకటస్వామి మల్లన్న భద్రాజి,నర్సంపేట పిడిఎస్యు డివిజన్ కార్యదర్శి అధ్యక్షులు గుర్రం అజయ్, ఆబర్ల విక్రమ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**పరకాల, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని విలీన గ్రామం సీతారాంపురంలో ఇటీవల లాండే రాజేశ్వర రావు అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం,జుపాక భాస్కర్,నాగూర్ల యువసేన నాయకులు



రాకేష్,కైరిక సుధాకర్,మటికె మల్లయ్య,లాండే మల్లయ్య,లాండే కృష్ణ,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలి



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకొరకు ఎం ఎల్ ఏ అరేకపూడి గాంధీ ఆదేశాలతోగడప గడపకు బిఆర్ఎస్ ప్రచారంలో భా గంగా కారుగుర్తుకు ఓటు వేయ మని ఆల్విన్ కాలనీ ఫేస్1 విజయనగర్ కాలనీ నవో దయ కాలనీలలో కాలనీ పెద్దలు అంజి రెడ్డి,రాజీ రెడ్డి స్వరూప,లావణ్య,మం జుల,కాసి నాథ్ యాదవ్,చిన్నోళ్ల శ్రీను తదిత రులతో కలిసి పాదయాత్రలో పాల్గొ న్న డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్నేత,ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతులు ప్రజలు చాలా స్పష్టంగా బిఆర్ఎస్ కె సి ఆర్ ప్రభుత్వానికి కచ్చితంగా పట్టం కట్టబోతు న్నారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అవగా హన రహిత్య నిర్ణయాలతో ప్రజలు ఇబంది పడుతున్న విషయాలు వివరి స్తూన్న సందర్భంలో ప్రజలనుండి విశేష స్పందన వస్తుంది ఈసారి కచ్చి తంగా బీఆర్ఎస్ జెండా ఎగరడం కాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో డివిజన్ కట్ట శ్రీను,రవి,రాములు గౌడ్,వెంకటేష్గౌడ్,జగదీష్,సత్యనారాయ ణ,లలాన్,సాయి,మల్లేష్,నాగరాజు,,కైసర,శ్రీను,సుల్తాన్,సలీం,నస్రీన్,ఏస్ కె బీబీ,గణిత,లక్ష్మి,నాగరని, వనజ, లక్ష్మి,తదితర నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

# 300 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం అనేది అవాస్తవం

**భద్రాచలం, నేటిదాత్రి:**
అంతేగాని నిజమైన బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు పార్టీ మారలేదు. నియోజకవర్గ సమన్వయ నాయకులు మానే రామకృష్ణ ఈరోజు భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో 300 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని వస్తున్న వార్తలు అవాస్తవమని. చేరిన వారు గత కొంతకాలంగా పార్టీకి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని కొంతమంది వారే స్వచ్ఛందంగా రాజీనామా చేశారని కొంతమందిని పార్టీ సస్పెండ్ చేసిందని అంతేతప్ప నిజమైన గులాబీ కార్యకర్తలు ఎవరు పార్టీ మారలేదని క్షేత్ర స్థాయిలో పార్టీ బలంగా ఉందని.. కాంగ్రెస్ పార్టీలో చేరినటువంటి ప్రకటనలు ఖండిస్తున్నామని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మానే రామకృష్ణ అన్నారు ఎన్నికల అప్పుడు అధికారం తారుమారు అయినప్పుడు ఇలాంటి చేరికలు .రాకపోకలు సాధారణమని బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడకుండా మాలోత్ కవిత గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కష్టకాలంలో పార్టీతో ఉన్నవారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యం ఉంటుందని అన్నారు



# జోరుగా బిజెపీపార్టీ ఇంటింటి ఎన్నికల ప్రచారం



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని పెగడపల్లి,గంగిపల్లి, ఎల్కంటి గ్రామాల లో గురువారం రోజున బిజెపి పార్టీ మండల నాయకులు పెద్దపల్లి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కి మద్దతుగా గడప గడపకి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా దూసుకె ళుతోందని, ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలందరికీ ఎంతో మేలు జరిగిందని, ఇంకా అనేక అంశాలు కూడా ముందుకు తీసుకురానున్నారని,మే 13 న జరిగే ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాసుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైపూర్ మండల బిజెపి అధ్యక్షుడు దుగుట రాజ్ కుమార్,రామగిరి శ్రీపతి, మేడి రాజశేఖర్, ఓబీసీ మండల అధ్యక్షుడు వేముల తిరుపతి గౌడ్, బీజేపీ యువ మోర్చ మండల అధ్యక్షుడు పల్లికొండ వెంకటేష్, దుర్గం విజయ్, ప్యాగ మొగిలి, మునిదర్ రెడ్డి మరియు నేతకాని కుల బాంధవులు కుమార స్వామి,సేగ్యం సంతోష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పండ్లు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామంలో భూపాలపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు పిడిసిల్ల ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజల సంక్షేమ పాలన మొదలైందని, కేంద్రంలో అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, తెలంగాణకు అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రంలోని నిరుపేదలకు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. వరంగల్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి రాజేందర్ రెడ్డి, సుగుణాకర్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, బుద్దిరెడ్డి కృష్ణారెడ్డిబొద్దిరెడ్డి బుచ్చి రాంరెడ్డి, మాదం రాజయ్య, మాదం రామచంద్రు, బొద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల మొగిలి, బొద్దిరెడ్డి రమణారెడ్డి, కట్ల జంపయ్య, కట్ల రాజయ్య, గంట వెంకట్ రెడ్డి, ద్రాక్షపు వెంకటేశ్వర్లు, , రవీందర్ సిపిఐ జిల్లా నాయకులు ఎండి నబి, రాజయ్య సుమారు 500 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మంచిర్యాల ఏసీపీ ప్రకాష్

**లక్షెట్టిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉత్కూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు చందారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కేంద్రాల వద్ద పకడ్బందీగా విధులు నిర్వహించాలని, ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు ఇబ్బంది పడకుంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏసీపీ వెంట సీఐ నరేందర్, ఎస్సై చంద్రకుమార్ ఉన్నారు.



# రంజిత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలి

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 123 డివిజన్లో ఉన్న హైదర్ నగర్ స్థానిక సీనియర్ నాయకులు కూన సత్యంగౌడ్ గురువారం ఉదయం ఇంటింటికి ప్రచా రంలో భాగంగా హైదర్నగర్ మజీద్ రోడ్డులోని ఇరువైపులా ఉన్న పలు వ్యాపార సముదాయాలను ఓటర్ పాంప్లెంట్ స్లీప్లను అందజేశారు.అనం తరం అక్కడి నుండి డాక్టర్ ఆర్.ఎం.వి రామచంద్రన్ హాస్పిటల్ లోకి వెళ్లి ఆయ నకు నమస్కరించిన అనంత రం మా చేవెళ్ల ఎంపీ అభ్యర్థి అయిన డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని ఓట్లేసి మీతో పాటు మీ మాట తీయ లేని వారం దరితో ఓట్లు వేయించి అత్యధిక ఓట్ల మెజారిటీతో అభ్యర్థిని గెలిపిస్తారని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి డాక్టర్



రామచంద్ర ఆయన ఆసుపత్రిలో పని చేసే కొంతమంది సిబ్బంది సైతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించు కుంటామని వారు హామీ ఇవ్వడం కూన సత్యంగౌడ్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో యూత్,కాంగ్రెస్ నాయకులు ముజా హిద్,మారుతి కుమార్,(ముజ్జు ముక్తా ర్,రహీం,అ పరోచ్,సాదా జ్యోతి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రధాని నరేంద్ర మోదీతో మోరే రవీందర్ రెడ్డి

మొగుళ్ళపల్లి, నేటిధాత్రి: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భారతీయ జనతా పార్టీ.. యువనేత భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి బేటి అయ్యారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ కు విచ్చేసిన సందర్భంగా వీరి మధ్య భేటీ ఏర్పడింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపోటములపై ఆరా తీశారు. ఆరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా సైనికులు వలే పనిచేసేందుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలని మోరే రవీందర్ రెడ్డికి ప్రధాని మోదీ సూచించినట్లు తెలిసింది.



# పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి పద్మ నగర్ గ్రామాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోని ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు అమలు చేశామని ఎలక్షన్ అయిన తర్వాత ప్రజల కోరిక మేరకు ఆరోజు కూడా నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన గాండ్ల సమ్మయ్య



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణం క్యాతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఇంచార్జిగా కొనసాగిన గాండ్ల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ పెద్దపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ ఓడ్నాల శ్రీనివాస్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నంటి రఘునాథరెడ్డి, అబ్దుల్ అజీజ్ ల ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ నివాసంలో, ఆయన సమక్షంలో గాండ్ల సమ్మయ్యకు ఆయన అనుచర వర్గానికి ఎమ్మెల్యే వివేక్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమ్మయ్య వివేక్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

# కాంగ్రెస్ ప్రచారంలో అపశృతి.



**మహ ముత్తారం, నేటిధాత్రి :**
ప్రచారానికి వెళ్తున్న మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు జాడి కీర్తి బాయి మండలంలోని నిమ్మగూడెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి. ఆమె భర్తకు తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు.

# 11న జమ్మికుంట డీఎస్పీ అధినేత డా.విశారదన్ మహరాజ్ రాక



**వీణవంక (కరీంనగర్ జిల్లా).నేటిధాత్రి :**
ధర్మ సమాజ్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి చిలువేరు,శ్రీకాంత్ గారి ఎన్నికల ప్రచార సభ 11 న జమ్మికుంట లో గాంధీ చౌరస్తా వద్ద ఉదయం 10:00 గంటలకు లకు కార్నర్ మీటింగ్ రోడ్ షో నిర్వహించనున్నట్లు వీణవంక మండల నాయకులు సదానందం తెలిపారు. ఈ రోడ్ షో సభకు ముఖ్య అతిథులుగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ గారు హాజరుకానున్నారు అని పార్లమెంట్ పరిధి మరియు వీణవంక మండల వివిధ గ్రామాలలో ఉన్న (డి ఎస్ పి) కార్యకర్తలు, అభిమానులను,బీసీ,ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల ప్రజస్వామ్య వాదులు అందరూ తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి నాయకులు రాకేష్, రాజేంద్ర ప్రసాద్,అనిల్,రవికిరణ్,వినయ్,రాజు, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# సేగ్గంపల్లిలో ఇంటింటి ప్రచారం చేసిన విజయ్ కుమార్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు సేగ్గంపల్లిలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మహిళా కార్యకర్తలతో బౌతు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా బొట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గజ్జె రాజబా య్య, దుర్గం అంజనేయులు,ఆకుదారి సరోవరన్ శాస్త్రి దుర్గం సాగర్ దుర్గం అనిల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చుక్క శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలి చాలా రాజేంద్ర రావుకి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలవాలని ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది ఇట్టి ప్రచారంలో తంగళ్ళపల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి నందగిరి హనుమాన్లు మైనార్టీ నాయకులు ఎండి అమీద్. ఎండిసలీం నాంపల్లి స్వామి మహిళా నాయకులు ఎండి సాహేద వేగం బిగ్గుల్లా నస్రిన్ చుక్క లక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు



**మొగుళ్ళపల్లి నేటిధాత్రి :**
-భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత, ఆపదొస్తే అండగా ఉండి, ప్రజల హృదయాలను దోచుకున్న డైనమిక్ లీడర్..భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు గురువారం మొగుళ్ళపల్లి ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ చెరువు వద్ద ఉపాధి హామీ పనులను చేస్తున్న కూలీలకు 500 ల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. అలాగే పంద్రాగస్టు ను పురస్కరించుకొని 2 లక్షల రైతు రుణమాఫీని చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని తెలిపారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న, కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు పొలంపల్లి శంకర్ గ్రామ శాఖ అధ్యక్షులుక్యాతారాజు రమేష్ మల్సాని రాజేశ్వరరావు మహమ్మద్ రఫీబండారి కుమార్ యాదవ్, బండారి విజయ్ కుమార్, పడిదల ప్రకాష్ రావు, పడిదల బాపురావు, ఎలకంటి ముత్యలింగా చారి, , బండారి కొమురయ్య, దేవునూరి నరేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజేపిని ఓడించేందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు

## సీపీఐ జిల్లా, పట్టణ కార్యదర్శులు రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
మతోన్మాద బిజేపి నిరంకుశ పాలనను ఓడించేందుకు సిపిఐ పార్టీ బలపరుస్తున్న ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతుందని అందులో భాగంగానే పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించేందుకు చెన్నూరు నియోజకవర్గ ప్రజలు తమ ఓటును కాంగ్రెస్ పార్టీ కి వేయాలని కోరుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ,రామకృష్ణాపూర్ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ లు అన్నారు. గురువారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ.... కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనలో ఉన్నత స్థాయి వర్గాలను అందలం ఎక్కిస్తూ సామాన్య నిరుపేదలను అట్టడుగున తొక్కేస్తున్నారని దుయ్యబట్టారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి, లౌకిక ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నాయకులు వనం సత్యనారాయణ, రాములు, రాజం, ఈరవెన రవీందర్, సత్యనారాయణ, రమేష్ ,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అదనపు ఎస్పీ చంద్రయ్య



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
గుర్తు తెలియని వాహనం ఢీకొని రోడ్ పై చనిపోయి ఉన్న శునకాన్ని తీసి రోడ్ పక్కన పెట్టిన అదనపు ఎస్పీ. రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకటాపూర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించి రోడ్ పై ఉన్న శునకాన్ని విధినిర్వహణలో అటు వైపు నుండి వస్తున్న అదనపు ఎస్పీ చంద్రయ్య వాహనం ఆపి రోడ్ పై మరణించి ఉన్న శునకాన్ని తీసి రోడ్ పక్కన వేసి మానవత్వం చాటుకున్నారు. రోడ్ ప్రమాదాల్లో మరణించిన కానీ కొస ప్రాణంతో ఉన్న శునకాలను తీసి పక్కకు పెట్టాలని లేని యెడల మరణించిన శునకాన్ని తప్పించే సందర్భాల్లో రోడ్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని జంతువుల పట్ల ప్రతి ఒక్కరు మానవతాదృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్యని గెలిపించాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
కేటీకే 6 ఇంక్లైన్ నందు ఐఎన్టియుసి భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య అధ్యక్షతన బాయి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనారు అనంతరం మాట్లాడుతూ మే 13వ తేదీన జరగబోవు లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చెయ్యి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో వుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సింగరేణికి బొగ్గు బ్లాక్ లను కేటాయించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, కార్మికులకు ఆదాయ పన్ను రద్దుకు కృషి చేస్తామని తెలియజేశాడు... బిజెపి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు తెలంగాణకు అన్యాయం చేశాయని తెలంగాణకు రావలసిన ఐటిఐఆర్ ప్రాజెక్టును రద్దు చేసిందని, కాజిపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మోడీ గుజరాత్ కు తీసుకువెళ్లాడని, బయ్యారం ఉక్కు కర్మాగారం వూసే లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కార్మికులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ రాష్ట్ర నాయకులు అప్పం కిషన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**భద్రాచలం, నేటిధాత్రి :**
ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తానన్న హామీలు ఆర్టీసీ ఫ్రీ బస్సు తప్ప మరి ఏ హామీ కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు వృద్ధాప్య పెన్షన్ కేసీఆర్ 2000 రూ అమలు చేస్తుండగా 4000 రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చి రేవంత్ రెడ్డి మాట తప్పడని కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తానని మాయమాటలతో ప్రజలను మోసం చేశాడని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రేవంత్ రెడ్డి, కెసిఆర్ బస్సు యాత్రలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గర్జనతో తెలంగాణ లోని రైతులందరికీ రైతుబంధు విడుదల చేశాడని మానే రామకృష్ణ అన్నారు, కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్షగా కేసీఆర్ ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణ మూర్తి మరియు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు సాగి శ్రీనివాసరాజు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తంతారపల్లి వెంకటేశ్వరరావు, మడకం భూపతి, నక్క సిలువ కుమార్, బోడ లింగయ్య, వాగే కృష్ణ, పూసం దాస్, చెన్నం కృష్ణ, సోంపాక మంగయ్య, బిల్లీపెల్లి రాము, మట్ట అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పదవార్డులో పోటా పోటీగా ప్రచారం

## ఓట్ల సమయం దగ్గర పడుతుండడంతో జోరందుకున్న ప్రచారం.



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :**
రామయంపేట మున్సిపల్ పరిధిలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించి వెళుతుండగా బి ఆర్ ఎస్ నాయకులు వచ్చి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలో ఎక్కడ చూసినా ఫోటోగా ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో పార్టీలు ముమ్మరం చేశాయి. ఏ ఒక్క ఇంటిని వదలకుండా తమదైన శైలిలో తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు.

# బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ఆటో కార్మికుల చెంతకు కాంగ్రెస్ నేతలు

## నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ,మాజీ గ్రంధాల చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి



**భద్రాచలం, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఏన్నికలలో భాగంగా రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా, బలరాం నాయక్ ని ఏంపింగా గెలిపించేందుకు ఆటో కార్మికులు, వ్యాపారస్తులు వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ న్యాయ సుత్రాలు కరపత్రాలు పంపిణిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి బలరాం నాయక్ హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ మోజార్టీతో గెలుపించవల్సిందిగా కోరితు తెల్లం వెంకట్రావు మాజీ గ్రంధాలయ చేర్మెన్ బోగాల శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారాని నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల ప్రచారంలో బొలిశెట్టి రంగారావు, తాండ్ర నరసింహా రావు, ఎసిసెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము,అన్నెం రామిరెడ్డి, షాబీర్ భాష, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు,ఇందుల రమేష్, కురిసేటి శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి,బొంత రమణ,తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూప దేవి, పద్మ ప్రియా,కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మారేపల్లి సుధీర్ గెలుపుకై బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపుకై బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ముడుపు రవీందర్ మాట్లాడుతూ..నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు..ఉద్యమ నేత..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కేంద్రంలో పదేళ్లు పాలించిన అసమర్థపు బిజెపి పార్టీని త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పి..పార్లమెంట్ లో తెలంగాణ సమస్యలపై పోరాడేందుకు మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవునూరి కుమార్ముడుపు రవీందర్ బండారి రామస్వామి గుడిమల్ల రమేష్ శనగరపు శ్రీనివాస్ వనం రాజయ్య చిలుక మారి శ్రీను శనిగరపు శ్రీను వనం కార్తీకు మల్లయ్య , అరికాంతపు అన్నారెడ్డి, మంగళపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు

## పాలమూరు ఎంపీ మన్నె అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలోని మల్లారెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురువారం రోజు మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి మోసం చేసిందని అబద్ధపు ఆరు గ్యారెంటీలు ఆమాలు చేయలేదని తీవ్ర మనస్థాపనతో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు శ్రీరామరక్ష అని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పడమటి నరసింహులు, కల్మకల్లా విష్ణు, కల్మకల్లా నారాయణ, డి రామచంద్రయ్య, పడమటి సుధాకర్, రామచంద్రయ్య, ఆంజనేయులు తో పాటు పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# బస్సు యాత్రను విజయవంతం చేయండి

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
శుక్రవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు సిరిసిల్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథులుగా నిర్వహించనున్న బస్సు యాత్రలో భాగంగా నేతన్న చౌక్‌లో నిర్వహించనున్న రోడ్ షో కార్యక్రమంలో రైతులు, పవర్లూమ్ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,జిల్లా నాయకులు, బి.ఆర్.ఎస్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టండి

## -భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టండని భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల పథకం పేరుతో ప్రజలను మోసం చేశారని, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి మహిళా సోదరీమణులను మోసం చేశాడని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టి, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జోరుక సదయ్య. మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు చిట్యాల మాజీ చైర్మన్ కొడారి రమేష్, బొల్లెని రవీందర్ఎంపిటిసి నరహరి కల్పన-సుధాకర్ రెడ్డి. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఆళ్ల మాధవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ బరిలో తాడిశెట్టి క్రాంతి కుమార్

- వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ
- సామాజిక సేవకుడిగా ఉద్యమకారుడుగా గుర్తింపు
- విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర
- అంబేద్కర్, పూలే, పెరియార్ అడుగుజాడల్లో ముందుకు సాగడం
- పలు విద్యార్థి ప్రజా సంఘాల మద్దతుతో ప్రచారం









**హసన్ పర్తి, నేటిధాత్రి:**
తల్లిదండ్రుల అభ్యుదయ భావాలు ఓరుగల్లు దిక్కార వారసత్వాన్ని నరనరాల జీర్ణించుకున్నారు. సామాజిక తెలంగాణ బహుజన ఉద్యమకారుడు విద్యావేత్త తాడిశెట్టి క్రాంతి కుమార్. హన్మకొండ కుమార్పల్లికి చెందిన క్రాంతి కుమార్ చిన్నతనం నుండి అంబేద్కర్, పూలే, పేరియర్ అడుగుజాడల్లో నడుస్తున్నారు. విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. అనేక నిర్బంధాలు ఎదురైనా ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టిన వెనుకడుగు వేయలేదు ఇన్ఫోసిస్ లో ఉద్యోగం వచ్చినప్పటికీ దానిని వదులుకొని స్వరాష్ట్ర సాధన కోసం అనునిత్యం శ్రమించారు. ఉన్నత విద్యావంతుడిగా ఉద్యమకారుడుగా బహుజన వాదిగా విద్యాసంస్థల అధినేతగానే గాక అనేక సేవా కార్యక్రమాలలో ఈ ప్రాంత ప్రజలకు మంచి సన్నిహితుడిగా నిలిచారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాస్త్రమండలి స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పలు విద్యార్థి ప్రజా సంఘాల మద్దతుతో నామినేషన్ వేసిన క్రాంతి కుమార్. తనదైన శైలి ప్రచారంలో పట్టభద్రులకు దగ్గర అయ్యే ప్రయత్నం చేస్తున్నారు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యార్థులు నిరుద్యోగులు యువకుల, ఆశలు ఆశయాలకు అనుగుణంగా పర్యవేక్షిస్తూ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నారు.

## ఆదర్శ కుటుంబం

తాడిశెట్టి క్రాంతి కుమార్ తల్లిదండ్రులు తాడిశేట్టి సూర్య కళ, రాజేశ్వరరావు దంపతులు హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లో ప్రజలందరికీ సుపరిచితుడు 1973లో కులాంతర వివాహం చేసుకొని ఆదర్శంగా నడిచారు. అనేక బహుజన ఉద్యమాలకు నాయకత్వం వహించారు అసమానతలు లేని నవ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేశారు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారు ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన రాజేశ్వరరావు నిత్యం అరెస్టు నిర్బంధాలను ఎదుర్కొన్నారు కేసుల పాలై పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు హన్మకొండలోని మిషన్ ఆస్పటల్ పక్కన తెలంగాణ తల్లి విగ్రహాన్ని స్వయంగా ఏర్పాటు చేసి అప్పటి ఉద్యమకారులతో ఆవిష్కరించి అనేక మందితో ఉద్యమ స్ఫూర్తిగా రగిలించారు తెలంగాణ ఉద్యమ రథసారథి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నాటి టిఎన్జీవోఎస్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి గౌడ్ తో పాటు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేతులమీదుగా తెలంగాణ తల్లి విగ్రహానికి భూమి పూజ జరిపించారు తాడిశెట్టి రాజేశ్వరరావు 1991లో తెలంగాణ ఆంధ్ర వాడికి దుబాయిగా మారుతుందని హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ టౌన్ హాల్లో భారీ సభను ఏర్పాటు చేశారు ఆనాటి నాయకులు దాస్యం ప్రణయ్ భాస్కర్ బసవరాజు సారయ్య జంగభద్రయ్య లాంటి వారిని ముఖ్య అతిథులుగా ఆహ్వానించి భారీ ఎత్తున తెలంగాణ ఉద్యమం పై అవగాహన కల్పించారు.

## పోరాట వారసత్వం

సారా వ్యతిరేక ఉద్యమం తో పాటు మహిళా విద్యాభివృద్ధికి అనేక పోరాటాలు చేపట్టారు తాడిశెట్టి సూర్యకళ అంబేద్కర్ పూలే పెరియర్ జీవిత చరిత్ర పుస్తకాలను సొంత ఖర్చుతో అచ్చులు వేయించి వేలాది మందికి పంచిపెట్టారు 1990 దశకంలో హనుమకొండ ప్రాంతంలో మహిళలను కూడగట్టి తొలి మహిళ మండలను ఏర్పాటు చేసి సంస్కరణలకు బదులుగా నిలిచారు బతికున్నప్పుడే కాదు చనిపోయి కూడా పదిమందికి ఉపయోగపడాలన్న గొప్ప సంకల్పం సూర్య కలది అందుకే మరణాంతరం తన నేత్రాలను ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ కు పార్థివ దేహాన్ని కెఎంసికి అప్పగించారు కుటుంబ సభ్యులు సమాజమే కుటుంబంగా భావించిన తల్లిదండ్రుల అడుగుజాడల్లోని క్రాంతి కుమార్ సాగిపోతున్నారు రెండు దశాబ్దాలుగా ఓరుగల్లు కేంద్రంగా అనేక ప్రజా సంఘాలకు ఉద్యమాలకు బహుజన పోరాటాలకు నేతృత్వం వహిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు అంతేకాక తన తల్లిదండ్రుల మాదిరిగానే 2016 డిసెంబర్ 24న పేరియర్ వర్ధంతి సందర్భంగా క్రాంతి కుమార్ సుప్రజను ఆదర్శ వివాహం చేసుకున్నారు. 2023లో మళ్ళీ పెరియర్ వర్ధంతి రోజే క్రాంతికుమార్ తమ్ముడు కార్తీక్ తన సహచరిగా వైష్ణవి ని స్వామివాహన వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచారు

## ఉద్యోగం వదిలి ఉద్యమంలోకి

తాడిశెట్టి క్రాంతి కుమార్ ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు కుమార్పల్లి లో న్యూ లయోలా పాఠశాలలలో చదివి ఇంటర్, డిగ్రీ బిఎడ్ హన్మకొండలోనే పూర్తి చేశారు ఇన్ఫోసిస్ లో ఉన్నత ఉద్యోగం వదిలేసి మలి దశా తెలంగాణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు ముఖ్యంగా లాక్ డౌన్ కాలంలో ఏటూరు నాగారం పరిసర ప్రాంతాల్లో కనీసం వాహనాలు వెళ్లలేని ప్రాంతాల్లోకి కాలినడకన వెళ్లి స్మైల్ కిట్టు పేరుతో 21 రకాలు నిత్యవసర వస్తువులను వేలాది మంది గిరిజన కుటుంబాలకు అందించి మానవత్వం చాటుకున్నారు అలాగే తండాల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తూ స్టడీ సెంటర్లు ఏర్పాటు చేస్తూ విద్య వైద్య వ్యాప్తికి తన వంతుగా కృషి చేస్తున్నారు తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే తన సగం జీతం విద్య వైద్య వ్యాప్తి కోసం అనగారిన వర్గాల అభివృద్ధి కోసం ఖర్చు పెడతానని క్రాంతి కుమార్ తెలిపారు. అలాగే రైతులు విద్యార్థులు మహిళా సమస్యలపై గొంతు ఎత్తి అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.

# బీసీలు ఏకమై బిజెపిని గద్దెదించాలి

- బీసీ కులగణన చేయని బిజెపి బీసీలకు అవసరమా?
- ప్రధాని పర్యటనల్లో బీసీల ఊసేది
- బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**మొగుళ్ళపల్లి నేటిధాత్రి:**
బీసీలు ఏకమై బిజెపిని గద్దె దించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ బీసీ కులస్తులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీసీ కులగణన చేయని బిజెపి బీసీలకు అవసరమా..? ప్రధాని పర్యటనల్లో బీసీల ఊసేది..? అని ఆయన బిజెపి నాయకులను ప్రశ్నించారు. గత 10 ఏళ్ల బిజెపి పాలన బీసీలకు చీకటి రోజులుగా మారిందని, బీసీలకు మేలు చేయని, బీసీల ఆకాంక్షలు నెరవేర్చని బిజెపికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. బీసీలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే 50% రిజర్వేషన్లు పెడతామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఈ ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. మండల్ కమిషన్ సిఫారస్ అమలు కాకుండా బిజెపి కుట్ర చేసిందని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా, బీసీ కులగణన చేయకుండా అడుగడుగునా బీసీలకు బిజెపి పార్టీ అన్యాయం చేసిందన్నారు. బిజెపిని గద్దె దించి ఇండియా కూటమికి ఓటు వేయాలని ఆయన బీసీలను కోరారు. బీసీ ప్రధానమంత్రినని చెప్పుకుంటున్న నరేంద్ర మోదీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. పైగా ప్రధానిని అనేకసార్లు బీసీ సంఘాలు కలిసి విన్నవించిన, ఆర్ఎస్ఎస్ ఆమోదం లేకుండా బీసీల సమస్యలను పరిష్కరించే దమ్ము, ధైర్యం నరేంద్ర మోదీకి లేదన్నారు. బీసీల సమస్యల పరిష్కారం కోసం ఇండియా కూటమి, అలాగే కాంగ్రెస్ సారాద్యంలోని రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్నారని, బీసీల డిమాండ్లు నెరవేర్చడానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, అందుకే ఈ లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన ఇండియా కూటమికి బీసీ సంక్షేమ సంఘం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 10లో మెరిసిన ఆణిముత్యం

- 10/10 సాధించిన విద్యా కుసుమం
- ఘనంగా సన్మానించిన జనగామ జిల్లా కలెక్టర్



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మేర్గు పావని జనగామ జిల్లా కేంద్రలోని రెసిడెన్షల్ పాఠశాలలో 10వ తరగతి చదివింది. టీవలే విడుదలైన 10వ తరగతి ఫలితాలలో 10/10జీపిఏ మార్కులు సాధించి..పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు.. విద్యానికే గురువులకు.. చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో మేర్గు పావనిని జనగామ జిల్లా కలెక్టర్ శాలువతో ఘనంగా సత్కారించి..మెమోంటో ఏమంటూ అందజేసి అభినందించారు. అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణతో, ఉన్నతమైన లక్ష్యంతో, కష్టపడి చదివి..సమాజంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని కోరారు. అలాగే ప్రతి విద్యార్థికి 10వ తరగతి తొలి పరీక్షని, తన ప్రతిభకు తొలి పట్టా అని, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం, మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహాల్లో ఉంటూ కష్టపడి చదివి మొదటి స్థానం సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇష్టంతో మంచి ఉన్నత చదువులు చదివి..సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించే స్థాయికి చేరాలన్నారు. తల్లి దండ్రుల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేసి సమాజం కీర్తించ దగిన గొప్ప పౌరులుగా ఎదిగి తల్లి దండ్రులకు, అలాగే మన జిల్లాకు,, రాష్ట్రానికి తద్వారా దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. 10/10సాధించిన మేర్గు పావనిని మొగుళ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న, ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు గ్రామస్థులు అభినంచారు.

# సామాజిక వైద్యశాలలో క్యూ ఆర్ కోడ్ తో ఓపి రిజిస్ట్రేషన్

- సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి.



**చిట్యాల, నేటిధాత్రి:**
ఓపి రిజిస్ట్రేషన్ సేవల కోసం వరుసలో నిలబడే అవసరం లేకుండా క్యూ ఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సేవలు పొందాలని సూపరింటెండెంట్ డాక్టర్ జీడి తిరుపతి తెలిపారు. గురువారం ప్రభుత్వ హాస్పిటల్లో క్యూఆర్ కోడ్ తో ఓపి సేవల రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఇప్పటివరకు వరుసలో నిలబడి ఓపి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కంప్యూటర్లో వివరాలను నమోదు చేసుకొని ఓపి స్లిప్ ఇవ్వడానికి కొంత సమయం పట్టేది అన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ వద్ద చరవాణితో స్కాన్ చేసిన తరువాత రిజిస్ట్రేషన్ లో టోకెన్ సంఖ్య వస్తుందని దీన్ని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద చెబితే వెంటనే ఓపి స్లిప్ అందజేస్తారని తెలిపారు. తద్వారా సమయం ఆదా అవుతుందని వరుసలో నిలబడే అవసరం ఉండదని ఆయన తెలిపారు. చరవాణిలో అభా యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని క్యూఆర్ కోడ్ ను ఫోన్ కెమెరా లేదా అభా యాప్ లో స్కాన్ చేయాలి మీ సమాచారాన్ని నమోదు చేసి షేర్ చేయాలి ఇది రిజిస్ట్రేషన్ కౌంటర్ కు చేరగానే టోకెన్ నెంబర్ వస్తుంది మీ టోకెన్ నెంబర్ ప్రకారం రిజిస్ట్రేషన్ కౌంటర్లో ఓపి స్లిప్పు లేదా కార్డును సులభంగా పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ ఎల్ఎస్డి విజయ కుమారి జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఎఫ్ఎంఎస్ సపోర్ట్ ఇంజనీర్ ఈహెచ్ఎంఐఎస్ పల్లకొండ శ్రీకాంత్ స్టాఫ్ నర్స్ లు స్రవంతి ఉదయశ్రీ అనిత సూపర్వైజర్ పోతుగంటి కళ్యాణ్ ల్యాబ్ టెక్నీషియన్ మహేందర్ డాటా ఎంట్రీ ఆపరేటర్ జూలూరి సాయి శ్రీనాథ్ సిబ్బంది ఆరేపల్లి శశి కుమార్ ఉప్పుల కిరణ్ పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం ప్రచారం



**వీణవంక,(కరీంనగర్ జిల్లా): నేటిదాత్రి:**
వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ గారికి మద్దతుగా ప్రచారంలో భాగంగా పాల్గొని వంద రోజుల పని (ఉపాధి హామీ) కూలీలకు దగ్గరికి వెళ్లి మన ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ గారిని గెలిపించి పార్లమెంటులో ప్రశ్నించే గొంతూ మనమంతా మన ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ గారి కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరినారు.

# బకాయిలు తీర్చే వరకు నిద్రపోము

- ఎలక్షన్ కోడ్ పూర్తవగానే మా మొదటి పని ఇదే
- పవర్ సబ్సిడీ విషయంలో కర్ణాటక తీరును అమలు చేస్తాం
- అవసరమైతే పవర్ హాలిడే ప్రకటించి చేనేత రంగాన్ని కాపాడుతాం
- ప్రతి షెడ్డు పైన సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడమే నేతన్నకు మనమిచ్చే భరోసా
- సిరిసిల్ల నేతన్నలను ట్రేడింగ్ వైపు మళ్లిస్తా
- మీ కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం
- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్





**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
సిరిసిల్ల ప్రాంతం చేనేత కార్మికుల మణిహారమని, అలాంటి చేనేత రంగాన్ని గత బీఆర్ఎస్, బిజెపి పాలకులు విస్మరించి ఆ రంగాన్ని కష్టాల ఊబిలోకి నెట్టేసారని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశం కాంగ్రెస్ పార్టీ ప్రకాష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేత కార్మికులనుద్దేశించి రాజేందర్ రావు మాట్లాడుతూ చేనేత కార్మికుకు ఈ దుస్థితికి రావడానికి కారణం గత పాలకులేనని విమర్శించారు. ఒక్క సిరిసిల్ల చేనేత కార్మికులకే కాక యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పులను చేసి ప్రజల నెత్తిన గుదిబండ పెట్టారని విమర్శించారు. ఇంత కష్టకాలంలోనూ రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. చేనేత కార్మికుల సమస్యలపై తాను, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు కలిసి సుమారు పదిసార్లు సీఎంతో, పలుమార్లు చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, రాహుల్ చౌదరిలతో 15 రోజులుగా అనేకసార్లు మాట్లాడినట్టు తెలిపారు. అందులో భాగంగానే తొలివిడత రూ 50 కోట్లు నిధులను విడుదల చేసిందని స్పష్టం చేశారు. నేడు రేపో సబ్సిడీతో పాటు యాన్ సబ్సిడీ కూడా విడుదల చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ పూర్తవగానే నేత కార్మికుల బకాయలు పూర్తిస్థాయిలో ఇప్పించే వరకు తాము నిద్రపోమని స్పష్టం చేశారు. పవర్ సబ్సిడీ విషయంలో కర్ణాటక ప్రభుత్వం వ్యవహరిస్తున్న 12% సబ్సిడీని ఇక్కడ కూడా అమలు చేస్తామని, ఇక్కడ చేనేత రంగం ఇబ్బందుల్లో ఉండటం అవసరమైతే పవర్ హాలిడే ప్రకటించి ఈ రంగాన్ని కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఇక మొత్తం తనకే తెలిసినట్టు వ్యవహరించే బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ లో వచ్చే సోలార్ ప్యానల్ గురించి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. చదువు సంధ్య లేని బండి సంజయ్ కు అసలు ఆ విషయం తెలుసో లేదోనని ఎద్దేవా చేశారు. తాను ఎంపీగా గెలిచిన వెంటనే చేనేత కార్మికుల ప్రతి షెడ్డు పైన 100% ఉచిత సబ్సిడీ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సమస్య తర్వాత కుండా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే సిరిసిల్ల మెగా క్లస్టర్ ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇక నిన్న వేములవాడ ఎన్నికల ప్రచారానికి వచ్చిన నరేంద్ర మోడీ పక్కనే ఉన్న సిరిసిల్లపై ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. వారణాసి టెక్స్ టైల్స్ కు నరేంద్ర మోడీ ప్రతి ఏట 1000 కోట్లు కేటాయిస్తుంటే, ఇక్కడ ఎంపి బండి సంజయ్ నేతన్నల ఆకలి కేకలకు కారణమవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం నాడు మాత్రమే బండి సంజయ్ కు చేనేత కార్మికుల గుర్తొస్తారని, ఇన్నాళ్లు వాళ్ళ ఉసురు తీసి ఈరోజు వచ్చి ఆదుకుంటాం ఓట్లు వేయండి అని ఆడుకుంటాం.. ఓట్లేయ్యండి అని అడగటం సిగ్గుచేటని విమర్శించారు. అయోధ్య రాముడు ఆలయ ప్రాణ ప్రతిష్ట కాకముందే పసుపు బియ్యం పట్టుకొచ్చి ప్రజలను ఓట్ల అడగటానికి బిజెపి నేతలకు సిగ్గుండాలి అన్నారు. దేవుడు దేవుడు అని జపం చేస్తే బిజెపి నేతలు, దక్షిణ కాశీగా వేములవాడకు మంచి పేరు పెట్టారు గాని ఒక్క రూపాయి నిధులను కూడా కేటాయించలేదని, అదే ఉత్తర కాశిగా ఉన్న వారణాసి ఆలయానికి 1000 కోట్లు కేటాయించిన ఘనుడు నరేంద్ర మోడీ అని ఆగ్రహ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రామరాజ్యం సాధించి పెడుతుందని, ఒక్కరికి చిన్న సమస్య కూడా లేకుండా చూసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇక తన సొంత మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికులను ట్రేడింగ్ వైపు మళ్ళించినట్టు తెలిపారు. తద్వారా తాము నేసిన బట్టలు తామే అమ్ముకోవడం వల్ల ఆర్థికంగా బలోపేతం కావడంతోపాటు చేనేత కార్మికుల కలలో ఆనందం మిగులుతుందని పేర్కొన్నారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి తనని ఎంపీగా గెలిపించాలని కోరారు.



# రాజ్యాంగాన్ని రక్షిస్తాం.. రిజర్వేషన్లు పెంచుతాం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
అణగారిన వర్గాలు, పేదలకు రాజ్యాంగం అండగా ఉందని, ఆ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగాల ఫలితంగా రూపుదిద్దుకున్న రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ రక్షిస్తుందని అన్నారు. బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేస్తామని చెబుతున్నారని, ఈ ఎన్నికలు రెండు అలయన్స్ ల మధ్య జరుగుతున్నాయని అన్నారు. ఒకటి రాజ్యాంగాన్ని రక్షించే ఇండియా సమూహమని. రెండోది రాజ్యాంగాన్ని మార్చేయాలనుకునే ఎన్డీఏ అని అన్నారు. ప్రాథమిక హక్కులన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే లభించాయని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చితే తాము ఊరుకోబోమని అన్నారు. మోదీ 25 మంది ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, ఇందులో భాగంగానే రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కులగణన "చేపడుతామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతామని చెప్పారు. "దేశంలో యాభై శాతం మంది ఓబీసీలు, 15 దళితులు 8 ఆదివాసీలున్నారు. 15మైనార్టీలు, 8శాతం జనరల్ కేటగిరీ ఉన్నారు. వీరందరిని కలిపితే 90 శాతానికి సమాధానం అవుతారు. వీళ్లందరికీ పాలనలో భాగస్వామ్యం లేదు. తెలంగాణలో జరుగుతున్నట్టు దేశవ్యాప్తంగా కులగణన చేపడుతాం.. కులగణన తర్వాత ఉజ్వల రాజకీయ చైతన్యం వస్తుందని చెప్పారు. "రెండు మూడు శాతం ఉన్నవాళ్లు దేశాన్ని నడిపిస్తున్నారు. వాళ్ల చేతుల్లోనే సంపద ఉంది... వాళ్లే దేశాన్ని శాసిస్తున్నారు. మేం అధికారంలోకి రాగానే రాజకీయ స్వరూపాన్ని మార్చేస్తాం. " అణగారిన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తం. ఒక చరిత్రాత్మక కార్యక్రమానికి మేం శ్రీకారం చుట్టబోతున్నం.. మీరు దానికి కలలో కూడా ఊహించి ఉండరు. దేశంలోని పేదల జాబితా తయారు చేస్తం. ఇందుకోసం తెలంగాణలో ప్రతి గ్రామానికి వెళ్తాం.. రైతులు, కూలీలు, దళితులు ఆదివాసీల లిస్ట్ తయారు చేస్తం..
ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ పేరు ఎంపిక చేస్తాం.ఆ మహిళ ఖాతాలో రూ. లక్ష వేస్తాం.. ఇలా ప్రతి నెలా రూ. 8,500 చొప్పున జమ చేస్తాం.. బీజేపీ పార్టీపై విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ యుద్ధంలో అందరం రాహుల్ గాంధీ పక్కన నిలవాలని సూచించారు. హైదరాబాద్ సరూర్ నగర్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాన్ని రెచ్చగొట్టే విధంగా బీజేపీ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థుల మాటలు కూడా అలానే ఉన్నాయని అన్నారు. మత పిచ్చి లేపి లబ్ధిపొందాలని బీజేపీ చూస్తుందని ఆరోపించారు. ఎన్నికల అధికారులు వారిని అరెస్టు చేయాలని కోరారు. బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. హైదరాబాద్ లో మతసామరస్యాన్ని కాంగ్రెస్ కాపాడిందన్నారు. హైదరాబాద్ విశ్వనగరం కావడానికి కాంగ్రెస్ కారణమని తెలిపారు. నరేంద్ర మోదీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. బీజేపీని ఓడించాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి.





# కేసీఆర్‌తో బీజేపీ ఆటలు సాగలేదు...సాగవు కూడా

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కేంద్రంలో ఉన్న సవతి తల్లిపై పోరాడాల్సి ఉంది.. నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో కాదు. ఎందుకంటే వారు ఢిల్లీ గులామ్‌లు. ఇదే గులాబీ కండువా ఎగిరితే.. పార్లమెంట్‌లో మన గొంతు వినబడుతుంది. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలంటేకే కేసీఆర్ సైనికులు పార్లమెంట్‌లో ఉండాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ అల్వాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటే.. ఇన్వర్టర్, జనరేటర్, క్యాండిల్ లైట్, టార్చ్ లైట్, పవర్ బ్యాంక్, ఛార్జింగ్ బల్బ్ అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉన్నంతకాలం కరెంట్ ఉండదు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలని అడుగుతున్నారు. కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ సాధించుకోవాలంటే పార్లమెంట్‌లో మనం శాసించే పరిస్థితి ఉండాలన్నారు. 17 ఎంపీలను గెలిపించాలన్నారు. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు కలిసి కేసీఆర్ పార్టీ తెలంగాణలో 17 సీట్లు గెలిచినా.. ఢిల్లీలో బిల్లు పాస్ కావాలంటే 272 మంది మద్దతు ఉండాలి కదా..? తెలంగాణ ఎలా తెస్తాడు అని హేళన చేశారు. కానీ 2004లో ఐదుగురు ఎంపీలు గెలిచారు. కేసీఆర్ ఢిల్లీకి పోయి 32 పార్టీలకు చెందిన 272 మంది ఎంపీలను ఒప్పించి 2014లో కేసీఆర్ తెలంగాణను సాధించారు అని కేటీఆర్ తెలిపారు.
కాంగ్రెస్ , బీజేపీ ఎంపీలు.. రాహుల్ గాంధీ, మోదీ చెప్పింది చేస్తారు. తెలంగాణ గురించి దమ్మున్న నాయకులే కొట్లాడుతారు. జూన్ 2వ తేదీ తర్వాత కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేసి తన గుప్పిట్లో పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతం అయితే.. హైదరాబాద్ అభివృద్ధి ఆగిపోతుంది. ఒక్క చిన్న పని కూడా చేసుకునేందుకు అవకాశం ఉండదు. మోరీ, నాలా నిర్మించాలన్నా, రోడ్డు వేయాలన్నా ఢిల్లీకి పోయి అడగాలి. కేంద్ర పాలిత ప్రాంతం ప్రతిపాదనను అడ్డుకోవాలంటే గులాబీ జెండా పార్లమెంట్‌లో ఎగరాలి. రాగిడి లక్ష్మారెడ్డి గెలవాలని కేటీఆర్ పేర్కొన్నారు.
ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లో ఉండే పేదల రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఆలోచనలో బీజేపీ ప్రభుత్వం ఉంది. అవసరమైతే రాజ్యాంగాన్ని తీసిపాడేయాలని ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్లు ఉండాలంటే బీఆర్ఎస్ గెలవాలి. ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలను బీజేపీ పడగొట్టి.. అధికారం చేజిక్కించుకుంది. కేసీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేశారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని, జార?ండ్‌లో, తమిళనాడులో, ఢిల్లీలో కూడా ప్రభుత్వాలను పడగొట్టాలని ప్రయత్నం చేశారు. కేసీఆర్, కేజ్రీవాల్, మమత, హేమంత్ సోరెన్, స్టాలిన్ లాంటి నాయకుల వద్ద బీజేపీ ఆటలు సాగలేదు. ప్రాంతీయ శక్తులు బలంగా ఉండడం వల్లే మోదీ ఏం చేయలేకపోయారు. మోదీతో కొట్లాడే దమ్ము రాహుల్ గాంధీకి లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.
ఈ పదేండ్ల కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్‌కు ఒక్క పని కూడా చేయలేదు. దవాఖానా, గుడి కట్టలేదు. పరిశ్రమలు కూడా తేలేదు. ఓటు ఎందుకు వేయాలంటే రామ మందిరం కట్టామని చెబుతున్నారు. మతం పేరు మీద రాజకీయాలు చేస్తున్నారు. రాముడు రాజధర్మం పాటించమని చెప్పారు. హిందువైనా, ముస్లిం అయినా ఒకటే తీరుగా చూడాలి. అదే విధంగా తెలంగాణ గుజరాత్‌ను కూడా ఒకటే తీరుగా చూడాలి. హైదరాబాద్‌కు వరద వస్తే ఒక్క రూపాయి కూడా సాయం చేయలేదు. అదే గుజరాత్‌కు వరద వస్తే వెయ్యి కోట్లు సాయం చేసిండు. వాట్సాప్‌లో రామమందిరం, అయోధ్య ఫొటోలు రాగానే ఆగం కావొద్దు. కేసీఆర్ యాదాద్రి కట్టలేదా..? మరి కేసీఆర్ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయలేదు కదా..? ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేని మోదీకి ఎందుకు ఓటేయాలి..? కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు. మరి ఈటల రాజేందర్‌కు ఎందుకు ఓటేయాలి..? అని కేటీఆర్ నిలదీశారు.

### వారిద్దరూ పొలిటికల్ టూరిస్టులు.. 13 తర్వాత కనబడరు...

మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిది ఈ ఊరు కాదు. ఆమెది తాండూరు. వాస్తవానికి చేవెళ్ల సీటు అడిగితే బలవంతంగా రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి సీటు కట్టబెట్టారు. ఆమె కూడా బలవంతంగానే ప్రచారం చేస్తోంది. ఆమె ఓడిపోతే మళ్లీ తాండూరు వెళ్లాల్సిందే. ఇక ఈటల రాజేందర్‌ది కూడా మల్కాజ్‌గిరి కాదు. ఆయన హుజురాబాద్ వెళ్లిపోవాల్సిందే. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాత్రం లోకల్. ఉప్పల్‌లోనే ఉంటాడు. మీ మధ్యలోనే ఉండే వ్యక్తి. కాబట్టి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు.
ఐదు నెలల కింద మస్తు మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. ఆడబిడ్డలకు స్కూటీలు, తులం బంగారం ఇస్తా అన్నాడు. రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తా అన్నాడు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కానీ ఏ ఒక్కటీ కూడా అమలు కాలేదు. ఐదు నెలల నుంచి చిల్లర మాటలు ఉద్దెర మాటలు మాట్లాడుతున్నాడు. తెలంగాణ పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. సినిమాలో విలన్ డైలాగులు తప్ప ఒక్క మంచి పని చేయలేదు. కొత్త ఇండస్ట్రీలు వచ్చుడేమో కానీ.. ఉన్న ఇండస్ట్రీలు వెళ్లిపోతున్నాయి.
ఫార్మా సిటీని రద్దు చేశారు. ఇలా తెలివి తక్కువోళ్లకు అవకాశం ఇస్తే కరెంట్, ఉద్యోగాలు రావు. రియల్ ఎస్టేట్ ఢమాల్.. ఇచ్చిన గ్యారెంటీ నిలుపుకోలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# వర్షాలపై కీలక అప్‌డేట్ ఇచ్చిన వాతావరణ శాఖ

### అప్పటి వరకు ఎండల నుంచి ఊరట..!



**డెస్క్, నేటిధాత్రి :**
తెలంగాణలో మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. ఇటీవల భారీ వర్షంతో స్వల్పంగా తగ్గిన ఉష్ణోగ్రతలు.. ప్రస్తుతం మళ్లీ పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 42.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం శుభవార్త చెప్పింది. ఈ నెల 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.
ఈ నెల 10న నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటలకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.
11న వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో.. 12న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలతో పాటు కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలతో వర్షాలు కురుస్తాయని తెలిపింది. 13న వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# నామా నాగేశ్వరరావు గెలుపు ఖాయం

**ఖమ్మం, నేటిధాత్రి :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఖమ్మం ముదిరాజుల మీటింగుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,కార్పోరేటర్ దోరేపల్లి శ్వేత ఆధ్వర్యంలో కోణార్క్ హోటల్ లో గురువారం మధ్యాహ్నం ముదిరాజుల యువ ఐక్యవేదిక సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ నేను రాజ్యసభకు వెళ్లింది బండా ప్రకాష్ ముదిరాజ్ సీటుతోనే. కేసీఆర్ నన్ను ప్రకాష్ స్థానంలో రాజ్యసభకు పంపి ఆయన్ను శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌గా నియమించి గౌరవించారు.గత నెలలో తిరిగి నాకు రెన్యూవల్ కూడా చేశారు. ఇప్పుడు కీలకమైన చేవెళ్ల లోకసభ నియోజకవర్గం నుంచి ముదిరాజ్ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను బీఆర్ఎస్ నిలిపింది.కాంగ్రెస్ పాలకులు మాత్రం ముదిరాజ్ బిడ్డకు మంత్రి పదవి కూడా ఇవ్వలే. కేసీఆర్ బీసీలకు ఎన్నో అవకాశాలు కల్పించారు. పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాలలు నెలకొల్పారు. విదేశాలలో విద్యనభ్యసించే వారికి 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారు. కాంగ్రెస్ వారికి బడుగు బలహీన వర్గాల వారంటే ఏ మాత్రం గౌరవం లేదు. మంత్రివర్గంలో ముస్లిం,మున్నూరుకాపు, యాదవ, పద్మశాలిలకు ప్రాతినిథ్యం లేదు. కేసీఆర్ మిషన్ కాకతీయ పథకం తెచ్చి చెరువులు పునరుద్ధరించారు, ఉచితంగా చేప పిల్లల్ని అందజేశారు. చేపల ఉత్పత్తిని బాగా ప్రోత్సహించారు. బీఆర్ఎస్ ను బీసీల పార్టీగా నిర్మిద్దాం. బీసీ యువతకు,మహిళలకు అవకాశాలు బాగా పెరుగుతాయి. మనమందరం సైనికుల మాదిరిగా కష్టించి పని చేసి నామ నాగేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దాం

# ముగిసిన పట్టభద్ర ఎమ్మెల్సీ నామినేషన్లు



**వరంగల్, నేటిధాత్రి :**
నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు గురువారంతో నామినేషన్ల గడవు ముగిసింది. మే10నుంచి నామినేషన్ల పరిశీలన ప్రారంభం అవుతుంది.13 వరకు ఉపసంహరణ గడువు ఉంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు పదవీకాలం ఉంది. అయితే గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి డిసెంబరు 9న రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఈసీ ఈ స్థానానికి షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఈ ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలుపెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేసి, రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేట్ టీచర్లు, టీచర్ల సంఘాలు, యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ, తమకు మద్దతివ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

# తెలంగాణ బతుకుల్లో మార్పు రాలేదు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని భారతీయ జనతా పార్టీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై అన్నారు. గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ సెంటర్లో ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్(ఫైట్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. 'లెట్స్ యునైట్ వికసిత్ భారత్' పేరుతో అన్నామలై సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ముందు చూపు, దార్శనికతతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.
దేశంలో అవినీతికి తావు లేకుండా పాలన అందిస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు సేవ చేయాలనే తపన ఉన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని అన్నామలై కోరారు. మోదీ తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వరంగ బ్యాంకులన్నీ లాభాల బాటలో పయనిస్తున్నాయని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడోస్థానానికి చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి సంగీతారెడ్డి, సోదరి అనితారెడ్డి, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకరమ్మ కుటుంబ త్యాగం కాంగ్రెస్ మరవదు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ కుటుంబం రాష్ట్రానికి చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని మంత్రి తెలిపారు. గురువారం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్ధాలు ప్రచారం చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. మోదీ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యలు చేశారు. అదాని కాంగ్రెస్ మనిషి అన్నట్లు మోదీ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇండియా కూటమి కేంద్రంలో, అధికారంలోకి వస్తుందన్న సమాచారంతోనే మోదీ భయంతో మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ 10 ఏళ్ళు సీఎంగా ఉండి రాష్ట్రాన్ని నాశనం చేశారని విరుచుకుపడ్డారు. తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ ధరకు ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తవగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

# మెదక్‌లో వెంకట్రామిరెడ్డిదే విజయం



**సిద్దిపేట, నేటిధాత్రి :**
తెలంగాణలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. కేవలం ఐదు నెలల కాలంలోనే రేవంత్ ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత తెచ్చుకుం దని అన్నారు. బీజేపీ తెలంగాణకు మొండిచేయి చూపించిందని ఆరోపణలు చేశారు. ఆ పార్టీ కార్మికులకు వ్యతిరేకం గా, కార్పొరేట్లకు అనుకూలంగా పని చేస్తుందని విమర్శించారు. గురువారం హరీశ్‌రావు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ... మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ద్వితీయ స్థానం బీజేపీనా, కాంగ్రెస్సా అనేది ఆ పార్టీలే తేల్చుకోవాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ మతం పేరిట ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. మత రాజకీయాలు తెలంగాణలో నడవవని మందలించారు. కాంగ్రెస్ చేసింది చెబితే అభ్యంతరం లేదని కానీ చేయనివి కూడా చెబుతూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు, రుణమాఫీ అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దేవుళ్లమీద ఒట్లు పెడుతున్నారని.. ఇప్పుడు కూడా చెబుతున్నా పంద్రాగస్టులోగా ఆరు గ్యారంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామాకు తాను సిద్ధమని హరీశ్‌రావు మరోసారి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన సవాల్‌ను స్వీకరించకుండానే డైలాగ్‌లు కొడుతున్నారని సెటైర్లు విసిరారు. పబ్బం గడుపుకునే రాజకీయాలు చేస్తూ కేసీఆర్ పట్ల రేవంత్ అనుచితంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రెండు జాతీయ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. హిందువుల ఆస్తులు ముస్లింలకు ఇవ్వడం జరగదని.. రిజర్వేషన్లు తొలగించడం జరగదని చెప్పుకొచ్చారు. రెండు జాతీయ పార్టీలు ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. రేవంత్ ప్రభుత్వం రివర్స్‌లో నడుస్తోందని ఎద్దేవా చేశారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉంటుందని ప్రకటించారు. ఈ రోడ్ షో ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ఉంటుందని వెల్లడించారు.

# కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది

**భువనగిరి, నేటిధాత్రి :**
రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు.. మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు. ఆ పార్టీ 70 ఏళ్లుగా అయోధ్య విషయాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు. నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి- దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్ధాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని అన్నారు. మోదీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు నష్టం వాటిల్లుతుంది. వాటిని రద్దు చేసి మరింత పటిష్టంగా ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తామని అన్నారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేశాం. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని మోదీ పరిసమాప్తం చేశారు. దేశాన్ని సురక్షితంగా ఉంచారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ మధ్య త్రికోణ బంధం ఉంది. మూడు పార్టీలు హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించవు. రద్దు చేసిన ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నారు. భువనగిరి టెక్స్‌టైల్ పరిశ్రమల కోసం మోదీ కృషి చేశారు. రూ.1500 కోట్లతో జాతీయ టెక్స్‌టైల్ విధానం అమల్లోకి తెచ్చాం. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి నిర్మించాం. బీబీ నగర్ ఎయిమ్స్ నిర్మించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వే లైన్ల ఆధునికీకరణ చేపట్టాం. కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నాం. భారాస ప్రభుత్వ హయాంలో కుటుంబం మాత్రమే బాగుపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోంది అని అమిత్‌షా విమర్శించారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999